
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 17, సెప్టెంబర్ 2024 16 పేజీలు





# గంగమ్మ చెంతకు.. గణపయ్య

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కొలాహలంగా వినాయక శోభాయాత్రలు

నేత్రపర్వంగా గోదావరి, మున్నేరులో నిమజ్జన వేడుకలు

నీట మునిగిన వేలాది వినాయక విగ్రహాలు

జనసంద్రమైన నిమజ్జన ప్రాంతాలు

అర్ధరాత్రి వరకు నిమజ్జనోత్సవాలు

వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల





భద్రాచలం/ఖమ్మం, సెప్టెంబర్16 ప్రభాతవార్త: నవరాత్రులు అశేష భక్తుల పూజలందుకున్న గణపయ్య గంగమ్మ చెంతకు చేరాడు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వినాయక శోభాయాత్రలు సోమవారం కోలాహలంగా జరిగాయి. ముఖ్యంగా గోదావరి, మున్నేరు వద్ద నిమజ్జన వేడుకలు నేత్రపర్వంగా నిర్వహించారు. డీజే మోతలు, డప్పు చప్పుళ్లు, కోలాట నృత్యాలతో అంగరంగ వైభవంగా గణేశుని ఊరేగింపు నిర్వహించారు. రోడ్లన్నీ జనసంద్రాన్ని తలపించాయి. అర్ధరాత్రి వరకు భారీ క్రేన్ల సాయంతో నిమజ్జనోత్సవాలు జరిగాయి. ఖమ్మంలో మంత్రి తుమ్మల నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు భద్రతపై అధికారులకు పలు చూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలో చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

2వ పేజీలో...

# నిజాం పాలన అంతరించిన రోజు..

చారిత్రాత్మక పోరాటం అది... ఎందరో యోధుల త్యాగాల ఫలితమే ఈ విజయం. నిజాంకు వ్యతిరేకంగా సాగిన పోరులో జిల్లా ప్రజలు సాయుధ సాయుధ గెరిల్లాలుగా, నాయకులుగా అగ్రభాగాన నిలిచారు.

నేడు తెలంగాణ విమోచన దినోత్సవం

తరతరాలుగా ...సాగిన నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగించడానికి,. .స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవడానికి సామాన్యులే బందూకులు పట్టి సాగించిన



వివరాలు లోపలి పేజీల్లో...

# పేట కాంగ్రెస్‌లో.. మార్కెటింగ్ చిచ్చు




అశ్వారావుపేట-ప్రభాతవార్త

ఎంఎల్ఏని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న చైర్మెన్ ఎంపిక

తీవ్ర వ్యతిరేకతతో ఊగిపోతున్న ఆ బలమైన వర్గం

అగ్రజుడు మాటతప్పాడంటూ శాపనార్థాలు

పదవి పాతకాపులకే ఇవ్వాలని మరోపక్క డిమాండ్లు

అధికార పార్టీకి ఆదిలోనే అసమ్మతి సెగ

16 లో..

# గంగమ్మ ఒడికి గణనాథులు..





**వెళ్లిరా గణేశా...!**
**మళ్లీ గణపయ్య...!!**
**వైభవోపేతంగా గణేష్ శోభయాత్ర**
**గణేశుని దయతో వరదల నుంచి బయటపడ్డాం**
**సజావుగా వినాయక నిమజ్జనం జరిగేలా నిర్వహకులు సహకరించాలి**
**గణేష్ శోభాయాత్రను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి - తుమ్మల నాగేశ్వరరావు**

**ఖమ్మం, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**
ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గణేష్ శోభాయాత్ర వైభవోపేతంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఖమ్మం నగరంలో వినాయక నిమజ్జనం సందర్భంగా గాంధీచౌక్ వద్ద నుండి నిర్వహించే గణేష్ శోభాయాత్రను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్‌దత్‌లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో శోభాయాత్ర నిర్వహణ సంతోషదాయకంగా వైభవోపేతంగా జరగాలని, వినాయకుని నిమజ్జనం సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. వినాయకుడి దయతో, కృపతో అనుకోని వరదలు వచ్చినప్పటికీ మనం బయటపడ్డామని, జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమీషనర్, ప్రజా ప్రతినిధులంతా క్షేత్రస్థాయిలో ఉంటూ ప్రజల ప్రాణాలను రక్షించుకున్నామని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇంటింటికి ప్రభుత్వ సహాయం అందించి ఖమ్మం పట్టణాన్ని యదావిధిగా పునరుద్దరించడంలో కృషి చేసిన జిల్లా యంత్రాంగానికి, సహకరించిన ఖమ్మం ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఖమ్మం ప్రజలు అందించిన స్ఫూర్తి, సహకారం, శక్తితో ఖమ్మం పట్టణ అభివృద్ధికి విఘ్నేశ్వరుడి దయతో శాయశక్తుల కృషి చేస్తానని మంత్రి తెలిపారు. వినాయక చవితి ప్రకృతికి సంబంధించిన పండుగని, భవిష్యత్తులో ఉత్సవ కమిటీ సభ్యులు మట్టి వినాయకులకు ప్రాధాన్యత కల్పించాలని మంత్రి కోరారు. మట్టి వినాయకులను ప్రతిష్టించకపోతే నిమజ్జనానికి



కూడా భవిష్యత్తులో ఉత్సవ కమిటీలు అనుమతించవద్దని, ప్రకృతి సంరక్షణలో గణేష్ ఉత్సవ కమిటీలు ముందుకు వచ్చి కఠినంగా ఉండాలని మంత్రి తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బాలగంగాధర్ తిలక్ ప్రారంభించిన వినాయకచవితి వేడుకలు దేశ వ్యాప్తంగా విస్తరించాయన్నారు. సమాజంలోని పేదలు, మద్యతరగతి ఉన్నత వర్గాలకు చెందినవారు, అన్ని వర్గాల ప్రజలు చేసుకునే పండుగ అని దీనికి ప్రభుత్వం తరపున అన్ని ఏర్పాట్లు ఘనంగా చేశామన్నారు. మన జీవన విధానం సజావుగా కొనసాగడానికి ఎటువంటి విఘ్నాలు, ఆటంకాలు కల్గకుండా ఉండాలని, సమాజం భారతదేశంగా ఉండాలని విఘ్నేశ్వరుని ప్రార్ధిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గణేష్ శోభయాత్ర నిమజ్జన కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని, ఈ కార్యక్రమాన్ని భక్తులు ప్రశాంతంగా సజావుగా జరుపుకోవాలని ఎక్కడ ఎటువంటి పొరపాట్లు జరగవద్దన్నారు. సజావుగా వినాయక నిమజ్జనం నిర్వహించడంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు అధికారులకు, పోలీసులకు సహకారం అందించాలని మంత్రి సూచించారు. భవిష్యత్తులో గణేష్ శోభాయాత్ర మరింత ఘనంగా నిర్వహించేందుకు ఇంకా ఏమైనా ఏర్పాట్లు చేయాల్సి ఉన్న సౌకర్యాలు కల్పించాల్సి ఉన్న ఏర్పాటు చేయడం జరుగుతుందని ఖమ్మం ప్రజలు ఎల్లప్పుడూ ఇదే విధంగా ఐకమత్యంతో అన్ని వర్గాల ప్రజలు అంటూ అభివృద్ధి సాధించాలని మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవాలని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ ఇటీవల వచ్చిన భారీ వరదల నుంచి భగవంతుని ఆశీస్సులతో మన జిల్లా బయటపడిందని, వరదలు వచ్చిన సమయంలో బాధితులను ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో అందరం కలిసి పనిచేశామని, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు క్షేత్రస్థాయిలో అందించిన సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ కొనియాడారు. విఘ్నాలు తొలగించే ఆ వినాయకుడిని ప్రజల జీవితాల్లో ఉన్న కష్టాలు, వరదల వల్ల వచ్చిన ఆపద నుంచి ప్రజలు పూర్తిస్థాయిలో బయటపడే విధంగా అనుగ్రహించాలని ప్రార్ధిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు డిసిపి ప్రసాదరావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.







## శ్రీవరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహం

**నిమజ్జనం ఊరేగింపులో వివిధ వేషదారణతో చిన్నారులు**

**ఖమ్మంకల్చరల్, సెప్టెంబర్16, ప్రభాతవార్త:**
నగరంలోని పార్శిబంధం 21వ డివిజన్‌లో మట్టి గణేష్ 22వ వార్షికోత్సవం వేడుకలు కమిటి అద్యక్షులు పిల్లలమర్రి వెంకట్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అని, ప్రజలందరూ యువకులు అందరూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. వినాయక చవితి సందర్భంగా ప్రజలకి విఘ్నేశ్వరుడు అందరికి ఆయురోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరుతూ మట్టి గణపతి ఉయ్యాల, గణపతి పూజ చేయడం జరిగింది. అందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంద నరేష్, మారం క్రాంతి, ఉదారపు వీరభద్రం, రంగా రామారావు, కమటం శ్రీనివాసరావు, ఉదారపు ఉపేందర్, మిరియాల పరుశురాం, దాసరి వంశీ, పిల్లలమర్రి తారక, పిల్లలమర్రి హరికృష్ణ, రంగ సునీల్, ఉదరపునగేష్, పెండెం వెంకటరమణ, కల్లూరి లింగాచారి, ఉదరపు నగేష్, ఉదారపు సాయి, మాణిక్యాల విప్లవ్, మాణిక్యాల ఉదయ్, చెరుకుపల్లి ఉప్పలయ్య, భక్తులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పార్ట్‌టైమ్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కుర్మెటి శ్రీనివాస్ శర్మ**

**ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:**



ఖమ్మంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ విద్యార్థినులకు కంప్యూటర్ సైన్స్, స్టాటిస్టిక్స్, ఫిజిక్స్, మైక్రో బయాలజీ, కామర్స్, ఇంగ్లీష్, బోధన కోసం పార్ట్‌టైం ప్రాతిపదికన లెక్చరర్లుగా పనిచేయుటకు ఆసక్తిగల మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాసశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 55శాతం మార్కులు పొంది ఉండాలని చెప్పారు. పిహెచ్‌డి, నెట్, సెట్ ఉన్నవారికి ప్రాదాన్యత ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్దులు తమ దరఖాస్తులకు సర్టిఫికెట్ కాఫీలను జతచేసి సెప్టెంబర్ 17 మంగళవారం ఎస్‌బిసిఇ విద్యా సంస్థల క్యాంపస్, కోదాడ క్రాస్ రోడ్ మద్దులపల్లి ప్రాంతంలో ఉన్న గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఉదయం 10గంటలకు నిర్వహించబడే రాతపరీక్ష, డెమోకు హాజరుకావాలని డాక్టర్ శర్మ తెలిపారు. స్క్రీనింగ్ టెస్ట్, డిమోలోని మెరిట్ ఆధారంగా ఉద్యోగ నియామకం ఉంటుందని ప్రిన్సిపాల్ తెలిపారు. వివరాలకు డాక్టర్ సునీత వైస్ ప్రిన్సిపల్ ఫోన్‌నెంబర్ 9515435518ను సంప్రదించవలసిందిగా ప్రిన్సిపాల్ కోరారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి

సత్తుపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సింగరేణి వైజంక్షన్ వద్ద ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం ..చెరుకుపల్లి గ్రామానికి చెందిన తాటి శ్రీరామ్ (25) సత్తుపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఖమ్మం వైపు నుండి సత్తుపల్లి వస్తుండటంతో కిష్టారం వై జంక్షన్ సమీపానికి రాగానే బైక్ పై వెళ్తున్న యువకుడిని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో తలకు తీవ్ర గాయాలై తాటి శ్రీరామ్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతి చెందిన యువకు డిని సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి పోస్టు మార్టం నిమిత్తం తరలించారు. పోలీసులు మృత దేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు ధర్యాప్తు చేస్తున్నారు.

## బాలికపై అత్యాచార యత్నం వృద్ధుడికి దేహ శుద్ధి చేసిన గ్రామస్తులు

సత్తుపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:

అభం,శుభం తెలియని చిన్నారి బాలికను మంచితనంగా పిలిచి ఓ వృధ్దుడు అత్యాచారం చేసిన సంఘటన పెనుబల్లి మండలంలో సోమవారం జరిగింది.. మహిళా చట్టాలు పకడ్బంధీగా అమలు అవుతున్న నేపథ్యంలో వయో బేధం లేకుండా మహిళలపై పురుషుల యొక్క ఆగాయిత్యాలు రోజు రోజుకు మితిమీరిపోతున్నాయి. పెనుబల్లి మండలంలో అతి పిన్న వయస్సులోని బాలిక పట్ల 60వ ఏళ్ల బడేమియా అనే వృద్ధుడు మంచినతనంగా చిన్నారిని పిలిచి బాలికపై ఆగాయిత్యానికి పాల్పడటం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు వృద్ధుడిని పట్టుకొని దేహశుద్ధి చేయడం జరిగింది. పోలీసులకు గ్రామస్తులు సమాచారం ఇవ్వడంతో సంఘటనా ప్రదేశానికి వచ్చి పరిశీలించిన పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడంతో పాటు ఫోక్సో చట్టం కింద వృద్ధుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సంఘటనపై ఏసిపి అనిశెట్టి రఘు ధర్యాప్తు చేస్తున్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మండల వ్యాప్తంగా కొలువు దీరిన పలు గణనాధుని మండపాలలో ప్రత్యేక పూజలు కొనసాగుతూనే ఉన్నాయి. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తాళ్ళగొమ్మూరు మహాలక్ష్మమ్మ కాలనీ యూత్ ఆధ్వర్యంలో హోమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దంపతులందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మండలంలో భారీ ఊరేగింపులతో గణేష్ నిమజ్జనం



కారేపల్లి,సెప్టెంబర్ 16,, ప్రభాతవార్త :

సింగరేణి మండలంలో సోమవారం గణేష్ నిమజ్జన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. నిర్వాహక కమిటీలు ఊరేగింపులతో





వినాయక విగ్రహాలను ఊరేగిసేనత సమీప చెరువులు, వాగులలో నిమజ్జనం పూర్తి చేశారు. మాదారం, సీతారామ ఆలయంలో కమిటటీ నిర్వాహకులు సోమవారం అన్నదానం నిర్వహించారు. స్వామి వారి లడ్డును భాగం రవీందర్ కైవసం చేసుకున్నారు. మహిళలు, చిన్నారులు నృత్యాలు చేసుకుంటూ కోలాటం వేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో వినాయక ఊరేగింపుల ప్రశాంతంగా కొనసాగేలా కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి పర్యవేక్షణలో ఎస్సై రాజారాం, పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటున్ల చేపట్టారు. సామ్యతండాలో వినాయక మండపం వద్ద సోమవారం నిర్వహించిన వేలం పాటలో రూ. 67,116లు భారీ ధరకు దక్కించుకున్నారు. అనంతరం స్వామి వారి వస్త్రాలు, కలశం రూ. 11,516లతో వాంకుడోత్ శివనాయక్ దక్కించుకోగా, స్వామి వారు తన చేతిలో పట్టుకున్న వ్యవసాయ ముల్లుకర్ర రూ. 516లకు బానోత్ దేవు దక్కించుకున్నారు. స్వామి వారి రక్షణ కొరకు పైన కప్పిన పట్టలు రూ. 2,016లతో భానోత్ బాలు దక్కించుకున్నారు.

## నేరాలు-దారుణాలు

## ట్రాఫిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి - పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ పిలుపు





క్రైం ఖమ్మం సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :

పెరుగుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ప్రమాద రహిత వాహనాల్ని ప్రోత్సహించాలని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ పిలుపునిచ్చారు. నగరంలోని వివిసి మోటర్స్ అధీకృత డీలర్ ఆధ్వర్యంలో టాటా మోటర్స్ యస్‌యువి సీరీస్‌లో నూతన టాటా కర్వ్ ఇవి మోడల్ పెట్రోల్ డీజిల్ కార్లను ఖమ్మం నగరంలో ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తూ ఆయన మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇండియా మార్కెట్‌లో ఇలాంటి వాహనాలు రావడం ఆహ్లాదకరమైన వాతావరణంలో రోడ్ల మీదకి రావడం వాహనాలు నడిపే ప్రతివ్యక్తి వీటి వినియోగంపై కొనుగోలుదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. నూతనంగా విడుదల చేసిన ఈ కార్లలో క్వాలిటీ ఏయిర్ తో ఇబ్బందులు పడుతున్నవారికి ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదని వెంకటరమణ మోటర్స్ సియండి వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ వివరించారు. ఈ కార్యక్రమంలో టాటా మోటర్స్ టియస్‌యమ్ శ్రీ శ్యామ్యుల్ రిచర్డ్, వెంకటరమణ మోటర్స్ సంస్థ ఛైర్మన్ వంకాయలపాటి ద్రౌపది, డైరెక్టర్లు వంకాయలపాటి ఆదిత్యచౌదరి, వీరేన్‌చౌదరి, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభం



తల్లాడ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త

మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ భాగం నీరజా చౌదరి, గ్రామ మాజీ సర్పంచ్ ఓబుల సీతారామిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నీరజా చౌదరిను మాజీ సర్పంచ్, బండి బాలశౌరి, కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి, బొగ్గుల కృష్ణారెడ్డి, శీలం అంజిరెడ్డి, గుర్రాల రామకృష్ణారెడ్డి, శీలం మల్లారెడ్డి, జంగా కృష్ణారెడ్డి, శీలం విష్ణువర్ధన్‌రెడ్డి, సిలివేరు వేణు, శీలం వెంకట నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శోభాయమానంగా గణేష్ నిమజ్జనం



ఖమ్మం రూరల్, ప్రభాతవార్త.

గణేష్ నవరాత్రుత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథునికి భక్తులు భక్తి శ్రద్ధలతో వీడ్కోలు పలికారు. మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో ప్రతిష్ఠించిన గణపయ్యలను ఘనంగా నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బోసిబోయిన ఖమ్మం పాత బస్టాండ్

## గణేష్ నిమజ్జనం సందర్భంగా కొత్త బస్టాండ్ నుంచి ప్రయాణం గణేష్ నిమజ్జనం కోసం ట్రాఫిక్ డైవర్షన్



ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

సోమవారం పెద్ద ఎత్తున జరిగిన గణేష్ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా నిత్యం రద్దీగా ఉండే పాత బస్టాండు ఒక్కసారిగి బోసిపోయింది. దాదాపు ఖమ్మం నుంచి అన్ని పల్లెటూర్లకు, అన్ని రూట్లకు ఇక్కడి నుండి బస్సు సర్వీసులు వందల సంఖ్యలో ప్రతిరోజు నడుస్తాయి. కానీ వివిధ మార్గాల్లో గణనాధుల విగ్రహాలను పెద్ద ఎత్తున భక్తులు ఖమ్మంలోని మున్నేరులో నిమజ్జనం చేసేందుకు తీసుకువస్తుండడంతో దాదాపుగా అన్ని రహదారుల్లోనూ ట్రాఫిక్ సమస్యలు ఏర్పడ్డాయి. దీంతో ఖమ్మం బైపాస్ రోడ్డులో ఉన్న కొత్త బస్టాండ్ నుంచి ఆర్డీనరి బస్సులను కూడా నడిపించాలని ఆర్టీసీ నిర్ణయించింది. పాత బస్టాండ్‌కు వచ్చిన భక్తులందరినీ, కొన్ని బస్సులు పెట్టి కొత్త బస్టాండ్ తరలించడంతో పాటుగా, అనౌన్స్మెంట్ చేస్తూ ఏ ఊరు వెళ్లాలన్నా కొత్త బస్టాండ్‌కు వెళ్లాలని ప్రయాణికులను సిద్ధం చేశారు. ఖమ్మం నగరంలోని వివిధ మార్గాల్లో గణేష్ విగ్రహాలతో పెద్ద ఎత్తున ఊరేగింపులు, ప్రదర్శనలు వివిధ కళారూపాల ప్రదర్శనలతో కోలాహలంగా ఉత్సవంలో గణనాధుల తరలింపు జరిగింది. అందువల్ల గణేష్ విగ్రహాలను బైపాస్‌రోడ్‌లో రాకుండా జాగ్రత్తలు తీసుకున్న పోలీసులు అన్ని ప్రాంతాలకు వెళ్లాల్సిన బస్సులను బైపాస్‌రోడ్డు నుంచి డైవర్ట్ చేసి ప్రయాణికులకు ఇబ్బందిజరగకుండా ప్రత్యేకమైన చర్యలు తీసుకున్నారు. ఈ నూతన ప్రక్రియ దాదాపు ఈ సంవత్సరమే తీసుకున్నట్టు కొందరు పేర్కొన్నారు. ఏ మూల చూసినా, జై గణేష నినాదాలతో ఖమ్మం నగరం మారు మోగింది. గణేశుడు నిమజ్జనం కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించడానికి ఏర్పాట్లు కూడా కనివిని ఎరగని రీతిలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రమాదాలకు ఆస్కారం ఇవ్వకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. గజ ఈతగాళ్లతో సహా ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున విద్యుత్‌దీపాల ఏర్పాటు, నీళ్లలో లోతులోకి వెళ్లకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన చర్యలు, ఇవన్నీ పోలీస్‌శాఖ పెద్ద ఎత్తున మున్సిపల్ ఇటు మున్సిపల్ అటు పోలీస్ శాఖలు సమన్వయంతో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

## బీఆర్‌ఎస్ పార్టీకి నాగరాజు రాజీనామా

కారేపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :

తెలంగాణ ఉద్యమకారుడు సోమందుల నాగరాజు బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కారేపల్లి మండలంలో బీఆర్‌ఎస్ పార్టీకి మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్‌కీ ప్రధాన అనుచరుడైన సోమందుల నాగరాజు తన క్రియాశీల సభ్యత్వానికి రాజీనామా నచేస్తున్నటున్ల పేర్కొన్నారు. తన అంతర్గత కారణాలతో పార్టీ వీడుతున్నట్లు ఆయన తెలిపారు.




## ప్రైవేటు మోటార్స్ డ్రైవర్స్, వర్కర్స్ రాష్ట్ర 3వ మహాసభను జయప్రదం చేయండి

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



ఈ నెల 22,23 తేదీల్లో జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో జరిగే ఏఐటీయూసీ అనుబంధ రాష్ట్ర ఆటో క్యాబ్, ప్రైవేటు మోటర్స్,డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 3వ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల జమలయ్య అన్నారు. మహాసభల విజయవంతాన్ని కోరుతూ సోమవారం బస్టాండ్ అవుట్‌గేట్ ఆటో వద్ద పోస్టర్ ఆవిష్కరించి జీపుజాతా ప్రారంభించారు. ఈ సందర్భంగా జమలయ్య మాట్లాడుతూ .. మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం కల్పించడం ద్వారా ఆటో కార్మికులు బ్రతుకులు తీవ్ర ఇబ్బందుల్లోకి వెళ్ళాయని తెలిపారు. ఎన్నిక మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా క్యాబ్, ఆటో కార్మికులకు ఆదుకోవాలన్నారు. ఏడాదికి రూ.12వేలు ఇస్తామని చెప్పి, నేటికి అమలు చేయకపోవడం అన్యాయమని, వెంటనే ఆ నిధులను విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలన్నారు. రవాణా రంగ కార్మికుల కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, గ్రేటర్ హైద్రాబాద్‌లో 20వేల ఆటోలకు పర్మిషన్‌లు ఇవ్వాలని, ఓలా, ఊపర్, ర్యాపిడో ఆటో క్యాబ్మటర్ చార్జీలు పెంచాలని, ప్రమాద భీమా రూ.10లక్షలకు పెంచి సాదారణ మరణాలకు కూడా వర్తింపజేయాలని తదితర డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు, ఆఫీస్ బేరర్స్ కే.వెంకటేశ్వర్లు, వేల్పుల మల్లిఖార్జునరావు, సీపీఐ పట్టణ నాయకులు సాధనపల్లి సతీష్, కంభంమెట్టు శ్రీనివాస్, చిట్టిపోతుల కృష్ణయ్య, అశోక్‌కుమార్, పితాని మనస్సే, కవిటపు మోహన్, నాగు, శేఖర్, క్రాంతి, సురేంద్ర ,ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టికు నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశం ఆహ్వానం అందడం పట్ల హర్షం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::*



ఈ నెల 18 నుంచి 21వ తేదీ వరకు మెక్సికో దేశంలో న్యూవోలి యోన్‌లోని మోంటిగ్రో నగరంలో జరగనున్న 19వ ప్రపంచ నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావాల్సిందిగా తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను నిర్వాహహా కులు ఆహ్వానించడం అరుదైన గౌరవం అని అంతర్జాతీయ గాంధీపథం అధ్యక్షుడు డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి శ్లాఘించారు. ప్రగతి కోసం ప్రపంచ శాంతి అనే ప్రధాన అజెండాతో ఈ సమావేశాలు జరగనున్నాయని, ఈ 200వ కార్యక్రమ వేడుకల్లో నోబెల్‌శాంతి పురస్కార గ్రహీతలు, ప్రపంచశాంతి కోసం ప్రపంచ న్యాయవాదుల సామూహిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు వెల్లడించారని, ఈ ప్రపంచ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆహ్వానించడం పట్ల డా.బూసిరెడ్డి శంకర్‌రెడ్డి హర్షం ప్రకటిస్తూ, యావత్ తెలంగాణ రాష్ట్రం హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం గోదావరి వద్ద జరుగుతున్న గణపతి నిమజ్జన కార్యక్రమ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ సోమవారం సాయంత్రం పరీక్షించారు. ఏఎస్పీ అంకిత్‌కుమార్ సంక్వార్, ఓఎస్‌డీ పరితోష్ పంకజ్, పంచాయతీ, ఇరిగేషన్ శాఖలను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జనం కార్యక్రమాలు జరగాలని, రాష్ట్ర నలుమూలల నుంచి విఘ్నేశ్వర ఆలయానికి గోదావరి నదిలో నిమజ్జనం చేయడానికి వస్తున్నారని, వారికి ఎటువంటి అసౌకర్యం కలుగవద్దని, అదేవిధంగా ట్రాఫిక్‌కు అంతరాయం రాకుండా పటిష్ట చర్యలను చేపట్టాలన్నారు. గజ ఈతగాళ్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్నసేవలను కొనియాడారు. జిల్లా కలెక్టర్ వెంట భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, తహసిల్దార్ శ్రీనివాస్, పంచాయతీ కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు, స్థానిక ఎస్సై పీ.వీ.ఎన్.రావు, ఇరిగేషన్, ఫిషరీస్, రిస్క్యూ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బైబై గణేషా ..

### -ఘనంగా వినాయక శోభాయాత్ర

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో మండపాల నందు కొలువుదీరిన గణనాథులు నవరాత్రులు పూర్తి చేసుకుని సోమవారం సాయంత్రం శోభయాత్రగా బయలుదేరారు. భద్రాచలం గోదావరి నదిలో నిమజ్జనానికి గణనాథులు విద్యుత్ వెలుగుల మధ్య ప్రత్యేక అలంకరణలతో ఆయా గ్రామాలలోని యువత పోటాపోటీగా రథాలను తయారు చేయించారు. గ్రామాల ప్రధాన వీధులలో ఊరేగింపులో పలు విగ్రహాలు ఆకర్షణగా నిలిచాయి. మండల కేంద్రంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పరిస్థితి వినాయక శోభయాత్రలతో ప్రత్యేక అలంకరణలతో భక్తులను ఆకట్టుకున్నారు. అలాగే నాగినేనిప్రోలురెడ్డిపాలెం గ్రామంలో హనుమాన్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక స్వామి వారి ప్రధాన శివలింగం పర్వతాల నడుమ వినాయక స్వామి వారు ప్రత్యక్షమయ్యే విధంగా తయారు చేశారు. ఈ కమిటీ సభ్యులు గత ఆరు సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేకతను చాటుతూ ఉంటారు. ఈ సంవత్సరం కూడా అలాగే పలువురిని ఆకట్టుకునే విధంగా స్వామి వారి ప్రధాని తయారు చేయించి ఊరేగింపు గావించారు. స్థానిక చాకలి ఐలమ్మ సెంటర్ నందు ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక స్వామి వారి ప్రత్యేక అలంకరణతో అలంకరించి పురవీధులలో ఊరేగింపు కొనసాగించారు.

**-పటిష్టమైన బందోబస్తు**

మండల వ్యాప్తంగా దాదాపుగా అన్ని గ్రామాలలో గణపతి నవరాత్రులు ముగించుకుని నిమజ్జనోత్సవం కార్యక్రమాలు ఉండడంతో ఎస్సై రాజేష్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. గణనాథులు శోభయాత్రగా భద్రాచలంలోని గోదావరి నదిలో నిమజ్జనానికి శోభయాత్ర నిర్వహిస్తున్న పలు మండపాల కమిటీల సభ్యులకు ఎస్సై రాజేష్ ఎటువంటి సంఘటన జరగకుండా శాంతియుత వాతావరణంలో నిమజ్జనోత్సవం చేసుకోవాలని సూచించారు.

## ఘనంగా క్షవర వృత్తిదారుల దినోత్సవ వేడుకలు

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



క్షవర వృత్తిదారుల దినోత్సవం సందర్భంగా ఆ సంఘం ఆధ్వర్యంలో సారపాక ప్రధాన కూడలిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఉప్పెర్ల సీతారాములు, ఉప్పెర్ల అన్నారావు, నరసింహారావు, నాగేశ్వరరావు, రమణయ్య, వెంకన్న, మధు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తితో వర్గ పోరాటాలు సాగించాలి

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*




వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల పోరాట స్ఫూర్తితో వర్గ పోరాటాలు సాగించాలని సీపీయం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. సీపీయం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు శరత్‌బాబు అధ్యక్షతన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవ సభ జరిగింది. ఈ సందర్భంగా గడ్డం స్వామి మాట్లాడుతూ .. భూమి కోసం ముక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం సాగిన వీరోచిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమన్నారు. నైజాం నిరంకుశ పాలనకు, భూస్వాముల దోపిడికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు సాగించిన వీర తెలంగాణ రైతాంగ పోరాటం ఫలితంగానే తెలంగాణ ప్రాంతం భారతదేవంలో విలీనం అయ్యిందని, తెలంగాణ సాయుధ పోరాటంలో ఏ మాత్రం సబంధంలేని బీజేపీ, ఆర్ఎస్ఎస్ లాంటి సంస్థలు చరిత్రను వక్రీకరించి వీరోచిత పోరాటానికి మతం రంగు పులిమి రాజకీయ ప్రయోజనం పొందాలని ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. నేడు కేంద్రంలో అదికారంలో ఉన్న బీజేపీ భూస్వాములకు, బడా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడం కోసమే తాపత్రయ పడుతుందని విమర్శించారు. రాబోయే కాలంలో విస్తృతంగా ప్రజా పోరాటాలు వర్గ పోరాటాలు సాదించడమే వీర తెలంగాణ పోరాట యోధులకు మనం ఇచ్చే ఘననివాళి అని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు శరత్‌బాబు, పీ.సంతోష్‌కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డీ.సీతాలక్ష్మి, కోరాడ శ్రీనివాస్, జీవనజ్యోతి, సీ.హెచ్.మాధవరావు, పుస్తెల జ్యోతి, నాయకులు గౌతమి, ఏ.జే.మచ్చా రమాదేవి, డీ.రామకృష్ణ, కాక రమణ, కనకశ్రీ, గడ్డం నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయి ద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## రికార్డు స్థాయిలో లడ్డూ వేలంపాట

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

అంజనాపురం గ్రామంలో రికార్డు స్థాయిలో లడ్డూ వేలంపాటను రూ.76వేలకు తేజావత్ రాఘవరావు (ఫారెస్టు బీట్ ఆఫీసర్) కైవసం చేసుకున్నారు. ఈ లడ్డూ వేలంపాట గతంలో అంజనాపురం గ్రామంలో ఎన్నడూ లేని విధంగా సాగింది. రికార్డు స్థాయిలో లడ్డు వేలంపాటను రూ.76వేలకు పాటడం మొదటిసారి. రికార్డు స్థాయిలో పాడడంతో ఒక్కసారిగా మండల వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. తొలిసారిగా ఇంత భారీ మొత్తంలో లడ్డు కైవసం చేసుకోవడంతో మండలంలో గణేష్ మండపాలలో వేలంపాట ద్వారా భారీ మొత్తంలో దక్కించుకున్న తేజ రాఘవరావు (ఫారెస్టు బీట్ ఆఫీసర్) పేరు మారుమ్రోగింది. ఇంత భారీ లడ్డూ వేలంపాటను విజయవంతం చేసిన వైఎఫ్‌సీహెచ్ఎస్ వ్యవస్థాపకులు తేజావత్ జానకిరామ్, భూక్య హరిలాల్‌కు గ్రామపెద్దలు, గ్రామప్రజలు, యూత్ కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌తో రైతులకు ఎంతో ప్రయోజనం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*కొత్తగూడెం, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:*
స్థానిక ప్రకాశం స్టేడియం గ్రౌండ్‌లో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా రెండు రోజుల పాటు రైతుల కోసం ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి ఆయన ప్రకాశం స్టేడియంలో ఏర్పాటు చేసిన అగ్రికల్చర్ స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో



ఎకరం, రెండు, మూడు ఎకరాలతో పాటు ఒకన సెంటు భూమి ఉన్న రైతులు సైతం లక్ష రూపయలు వరకు ఆదాయం పొందడం ఎలా అనేది ఈ ఎగ్జిబిషన్ ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రైతులు ఎన్ని పనులు ఉన్నా ఈ ఎగ్జిబిషన్‌ను తిలకించి అవగాహన పొందాలని అన్నారు. అగ్రికల్చర్, హార్టికల్చర్, డీఆర్‌డీఏ శాఖల ద్వారా ఏర్పాటు



చేసిన స్టాల్స్ ఎంతో ఆకర్షణగా నిలిచాయని, అధికారులు సైతం అన్ని అంశాలను రైతులకు కూలంకశంగా వివరిస్తున్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధిలోకి తేవడమే లక్ష్యంగా జిల్లాలో సరికొత్త విధానాలను ప్రవేశపెడుతున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. వ్యవసాయం చేయడానికి జిల్లాలో అన్ని రకాల వనరులు రైతులకు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని అన్నారు. హైదరాబాద్, ఢిల్లీ లాంటి మహానగరాల్లో ఈ స్టాల్స్ ఇంతకుముందు ఏర్పాటు చేసే వారని, జిల్లా రైతుల కోసం తొలిసారి అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించే అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌కు రైతులు హాజరై పూర్తి అంశాలపై అవగాహన పొంది వనయవసాయంలో నూతన పద్ధతులను అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... జిల్లా రైతాంగానికి అవసరమైన అనేక అంశాలు ఈ అగ్రికల్చర్ ఎగ్జిబిషన్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో



వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం కోసం జిల్లా రైతులకు కావాల్సిన అన్ని వనరులను చేకూరుస్తున్నారరని అన్నారు. వ్యవసాయ రంగంలో ఎన్ని రకాల కొత్త పోకడలు ఉంటాయనేది ఈ ఎగ్జిబిషన్ ద్వారా తెలిసిందని ఎమ్మెల్యే చెప్పారు. స్వయంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి రైతులను ప్రోత్సహించే విధంగా చర్యలు చేపడుతున్నారన్నారు. ఆయిల్ ఫామ్‌తో పాటు ఇతర పంటలను సాగు చేసేందుకు రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. ఇలాంటి అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌ను జిల్లాలో తొలిసారిగా ఏర్పాటు చేసిన కలెక్టర్‌ను ఆయన అభినందించారు. రైతులు తక్కువ ఆదాయంతో పంటలను సాగు చేసి ఎక్కువ ఆదాయం పొందే విధానాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్‌రాజు, డీసీఎంఎస్ చైర్మన్ కొతఆ్వల శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

## గణేష్ మంటపంలో అన్నదానం

*చుంచుపల్లి, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:*



చుంచుపల్లి పాత పోలీస్ స్టేషన్ పక్క సందులో ఏర్పాటు చేసిన వినాయక మంటపాన్ని డీఎస్పీ రెహమాన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## గణేష్ మంటపాలను సందర్శించిన కోనేరు చిన్ని



*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:*
పట్టణ, పరిసర గ్రామాల్లో ఏర్పాటు చేసిన పలు గణపతి ఆలయాలు, మంటపాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కోనేరు సత్యనారాయణ సందర్శించి పూజలు చేశారు. గణేష్ నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని కూలీలైన్, రామాటాకీస్ ఏరియాల్లో ఉన్న గణేష్ మంటపాల్లో జరిగిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. 22వ వార్డు కౌన్సిలర్ మసూద్, మాజీ వైస్ మున్సిపల్ చైర్మన్ రావి రాంబాబు, కౌన్సిలర్ రావి మమత, తోట దేవీప్రసన్న, గుగులోత్ కృష్ణ, శ్రీనివాస్‌రెడ్డి, హరిహరన్ యాదవ్, అజయ్, కిరణ్‌లు పాల్గొన్నారు.



## రేషన్ డీలర్ల రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:*
ఈ నెల 24వ తేదీన హైదరాబాద్‌లోని పఠాన్‌చెరువులో జరిగే రేషన్ డీర్ల సదస్సుకు జిల్లాలోని డీలర్లు అందరూ తరలి రావాలని ఈ సదస్సును విజయవంతం చేయాలని జిల్లా గౌరవ అధ్యక్షుడు భజరంగ్ లాల్ బాహితి, జిల్లా ఉపాధ్యక్షుడు బొంతు జగన్‌మోహన్‌లు పిలుపునిచ్చారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో రేషన్ డీర్లకు ప్రతీ క్వింటాకు రూ.300 కమీషన్, గౌరవ వేతనం రూ.5 వేలు , హమాలీ దిగుమతి ఖర్చులు ఇస్తానని



చెప్పారని, కానీ ఇప్పటి వరకు నెరవేర్చలేదని అన్నారు. ఈ సభకు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే బైపాల్‌రెడ్డి, రాష్ట్ర సివిల్ సప్లై కమీషనర్ పాల్గొంటారని పేర్కొన్నారు.

## జిల్లాకు చేరిన ఉద్యమకారుల చైతన్యయాత్ర

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:*



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన 33 జిల్లాల్లో ఉద్యమకారుల చైతన్య యాత్ర సోమవారం రాత్రి కొత్తగూడెం చేరుకుంది. ఈ యాత్రకు నేతృత్వం వహించిన టీయూఎఫ్ రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ బృందానికి జిల్లా కన్వీనర్ మంజూర్ ఆలీ స్వాగతం పలికారు. పోస్టాఫీస్ సెంటర్‌లో వారికి ఘనంగా స్వాగతం పలికి అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ నెల 27న హైదరాబాద్ హరిహర కళా భవన్‌లో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సన్మాన కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నవతన్, జలాల్, సాధిక్‌పాషా, బండి రాజుగౌడ్, హుస్సేన్, ఇమ్రాన్, కేశులాల్, మసూద్, బుడగం నాగేశ్వరరావులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## నేడు ప్రజాపాలన దినోత్సవం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:*
ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ జితేష్ వి పాటిల్ జాతీయ జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరిసానతరు. అనంతరం ప్రగతి మైదానంలో అమరవీరుల స్థూపం వద్ద రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి అమరవీరులకు నివాళులర్పిస్తారు. అనంతరం ప్రకాశం స్టేడియంలో పతాకావిష్కరణ, వ్యవసాయ శాఖ, అనుబంధ శాఖలచే ఏర్పాటు చేయబడిన అగ్రికల్చర్ ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తారు.

## రైతులు ఆర్థికాభివృద్ది సాధించేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు దోహదం - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:*



సాగులో మెళకువలు, నూతన వ్యవసాయ పద్దతులపై అవగాహన పెంచుకొని ఆర్థికాభివృద్ది సాధించేందుకు వ్యవసాయ వైజ్ఞానిక ప్రదర్శనలు రైతాంగానికి దోహదపడతాయని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జిల్లా స్థాయి వ్యవసాయ వైజ్ఞానిక ప్రదర్శనను సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం కలెక్టర్‌తో కలిసి స్టాల్స్‌ను తిలకించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ... అందుబాటులో ఉన్న నీటి వనరులను, వ్యవసాయ భూమిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని తద్వారా అధికోత్పత్తి సాధించడంపై ప్రదర్శనలతో అవగాహన కలుగుతుందని అన్నారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు, అత్యాధునిక పరికరాలపై అవగాహన పెంచుకొని ఆర్థికాభివృద్ది సాధించాలని సూచించారు. ఆయన వెంట కలెక్టర్, ఎస్పీలతో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, డీసీఎంఎసే చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

## దేశ ఔన్నత్యాన్ని చాటిచెప్తున్న నవరాత్రి ఉత్సవాలు



*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 16 - ప్రభాతవార్త:*
వీధి వీధిన, గ్రామగ్రామన ఉల్లాసంగా జరుగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలు దేశ ఔన్నత్యాన్ని చాటి చెప్తున్నాయని, భవిష్యత్ తరాలకు ఈ ఉత్సవాలు భారతీయ సంస్కృతిపై గౌరవాన్ని పెంచుతాయని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణ, పరిసర గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతి మంటపాలను సోమవారం ఆయన సందర్శించి పూజలు చేశారు. ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పలుచోట్ల జరిగిన అన్నదానంలో పాల్గొని భక్తులకు అననదానం చేరశారు.ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, వాసిరెడ్డి మురళి, నేరెళ్ల రమేష్‌లు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క, టిపిసిసి అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్యే




సత్తుపల్లి, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త): సత్తుపల్లి నియోజకవర్గంలోని ఎస్సీ మరియు ఎస్టీ సబ్ ప్లాన్ సిఆర్ఆర్ నిధులు మంజూరు చేయాలని పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి దనసరి సీతక్కను హైదబాదులో ఎమ్మెల్యే డా మట్టా రాఘమయి దయానంద్ ఆమె కార్యాలయంలో సోమవారం కలిసి చర్చించారు. అదే విధంగా నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో కావాల్సిన అభివృద్ధి పనుల గురించి నిధులు విడుదల చేయాలని ఆమె లిఖిత పూర్వకంగా మంత్రి సీతక్కకు అందజేయడం జరిగింది. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఉన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్రానికి ఏఐసిసి అధినేత్రి సోనియాగాంధీ, పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీలు, బీసీ నేత బొమ్మా మహేష్ కుమార్ గౌడ్‌కు టిపిసిసి అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. ఈ మేరకు ఆయన టిపిసిసి చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హైదరాబాదు గాంధీ భవన్‌లో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ సో మవారం మర్యాధపూర్వకంగా కలిసి మహేష్ కుమార్ గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడిడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండపాల్లో అన్న సంతర్పణ


బూర్గంపహాడ్, (ప్రభాతవార్త) : మండల వ్యాప్తంగా కొలువు దీరిన పలు గణనాధుని మండపాలలో ప్రత్యేక పూజలు కొనసాగుతూనే ఉన్నాయి. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తాళ్ళగొమ్మూరు మహాలక్ష్మిమ్మ కాలనీ యూత్ ఆధ్వర్యంలో హోమం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దంపతులందరూ ఎంతో భక్తి శ్రద్దలతో పూజలు నిర్వహించారు. కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. తి స్కూల్ సెంటర్ నందు శ్రీఛత్రపతి శివాజీ మహారాజ్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరసిద్ధి వినాయక స్వామి వారి మండపం నందు ఆధ్వర్యంలో మహా అన్న సంతర్పణ నిర్వహించారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరై అన్నప్రసాదాలు స్వీకరించారు. గొమ్మూరు కాలనీలో యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీవరసిద్ధి వినాయక వినాయక మండపం వద్ద మహా అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాలు స్వీకరించారు. మండల కేంద్రంలో ఏబీఆర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరసిద్ధి వినాయక మండపం వద్ద మహా అన్న సంతర్పణ కార్యక్రమం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ప్రముఖ న్యాయవాది భజన సతీష్, ప్రముఖ వ్యాపారవేత్త బొల్లు రవికుమార్, స్థానిక యువత, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైభవంగా సిద్ధి, బుద్ధి సమేత వినాయకుని కళ్యాణ మహోత్సవం

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) :



దుమ్ముగూడెం గ్రామ హెడ్‌లాక్స్ సమీపంలో వెలసి ఉన్న శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీ సిద్ధి, బుద్ధి సమేత విఘ్నేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. దేవాలయంలో ఉత్సవ మూర్తులకు వేదపండితులు శాస్త్రయుక్తంగా కళ్యాణ క్రతువును నిర్వహించారు. ప్రతి యేటా హెడ్‌లాక్స్ వద్ద ఉన్న విఘ్నేశ్వర స్వామి వారి దేవాలయంలో ఇరిగేషన్ శాఖ, దుమ్ముగూడెం గ్రామస్తుల సహకారంతో వినాయక చవితి సందర్భంగా వినాయక నవరాత్రులను నిర్వహించి చివరి రోజున



స్వామి వారి కళ్యాణం నిర్వహించే ఆనవాయితీ వస్తుంది. అదేవిధంగా ఆలయంలో విఘ్నేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం తిలకించేందుకు అనేక మంది భక్తులు దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వద్ద ఉన్న కళ్యాణమండపానికి చేరుకుని కళ్యాణాన్ని వీక్షించి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం దుమ్ముగూడెం పురవీధుల్లో విఘ్నేశ్వర స్వామి వారిని ఊరేగింపుగా తీసుకుని వెళ్ళారు.

## స్వామివారిని దర్శించుకున్న ఏజీఎం



రుద్రంపూర్, సెప్టెంబర్ 16 - (ప్రభాతవార్త): రుద్రంపూర్, గౌతంపూర్ పంచాయతీల్లోని గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో సింగరేణి ఏజీఎం రామకృష్ణ పాల్గొని పూజలు చేశారు. కమిటీ సభ్యులు పెగడ బిక్షపతి, తరుణ్‌లు ఆయనకు శాలువ కప్పి సన్మానించారు.

## ఘనంగా వినాయక నిమజ్జన ఊరేగింపు



లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 16 - (ప్రభాతవార్త): శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఇందిరానగర్, అశోక్‌నగర్‌లలో ఉన్న అన్ని వినాయక మంటపాల వద్ద విజయ విఘ్నేశ్వరుడికి అన్నప్రసాద కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణపయ్య ఊరేగింపులో సాంప్రదాయంగా పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ స్వామివారిని వేడుకుంటు గంగమ్మ ఒడికి చేర్చారు. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న స్వామి వారు తమను సల్లంగా చూడాలని, వెళ్లిరావయ్యా... మళ్లీ రావయ్య అంటూ వేడుకున్నారు.

## అన్నిదానాలకెల్లా అన్నదానం మిన్న



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 16 - (ప్రభాతవార్త): అన్ని దానాలకెల్లా అన్నదానం మిన్న అని డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం, కేశవాపురం గ్రామాల్లో పట్టణ పరిధిలోని పాత పాల్వంచ మంగబావి వీధి, హరిజన వాడ, కేటీపీఎస్ బీ కాలనీల్లో వినాయక మంటపాల వదనద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాల్లో కొత్వాల పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నం పరబ్రహ్మ స్వరూపమని అన్నారు. ఈ కార్యక్రమాల్లో మంతపురి రాజుగౌడ్, వై.వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, బుర్గుల భాస్కర్, గంధం నరసింహారావు, బానోత్ బాలాజీ, కామాచారీ, బ్రహ్మచారీ, గంధం సతీష్, రావర్తి సత్యనారాయణ, బొందిలి వెంకటనారాయణ, బొందిలి కుమారస్వామి, కంచర్ల రామారావు, మిర్యాల అలివేలు పాల్గొన్నారు.

## వినాయక ఊరేగింపులో కోలాట నృత్యం



పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 16 - (ప్రభాతవార్త): నవరాత్రులు పూర్తి చేసుకొని సంప్రదాయ కోలాటం నృత్యాలతో వినాయక నిమజ్జన ఊరేగింపును పాల్వంచలో సోమవారం నిర్వహించారు. ద మోస్ట్ పవర్ఫుల్ విఘ్నేశ్వర స్వామి శోభాయాత్ర కన్నుల పండువగా జరిగింది. అంబికా దర్బార్ బతినత అంగులోరి ప్రసాద్ సౌజన్యంతో ఐదడుగుల బత్తిని వెలిగించారు. ఈ కార్యక్రమంలో చలువాది ప్రకాష్, పెండ్యాల రోజాలక్ష్మీ, గూడెపు రాజు, సతీష్, రాకేష్, బచ్చు శ్రీనివాస్, రాజేష్‌లు పాల్గొన్నారు.




### పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ




ములకలపల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త): మండలంలోని లబ్ధిదారులకు మంజూరి కాబడిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ లబ్దిదారులకు నేరుగా అందజేశారు. సోమవారం మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఇటీవల మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను స్వయంగా లబ్ధిదారుల గృహాలకు వెళ్ళి అందజేసి ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరమని ఎంతో మందికి ఆర్థికంగా భరోసా కల్పిస్తుందని జారె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను దర్శించుకున్న ఎమ్మెల్యే జారె




ములకలపల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త): వినాయక చవితి పురస్కరించుకొని మండలంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్వామివార్లను జారె దర్శించుకొని పూజలు చేశారు. ఈ క్రమంలో మండపాల నిర్వాహకులు జారెను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో జారె పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హెడ్డాఫీస్‌లో క్యాంటీన్‌లో భోజన సదుపాయం పునరుద్దరించినందుకు ధన్యవాదాలు

కొత్తగూడెం, సెప్టెంబర్ 16 - (ప్రభాతవార్త): బీఎంఎస్ కృషి ఫలితంగా కార్పోరేట్ హెడ్డాఫీస్ క్యాంటీన్‌లో భోజన సదుపాయం పునరుద్దరణకు సింగరేణి యాజమాన్యం గ్రీన్ స్నిగల్ ఇచ్చినందని, ఇందుకు బీఎంఎస్ నాయకులు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. బీఎంఎస్ ఆధ్వర్యంలో మద్యాహ్న భోజన సదుపాయం కల్పించాలని కోరుతూ ఇటీవల అధికారులకు మెమోరాండం అందించారు. దీంతో స్పందించిన యాజమాన్యం ఉద్యోగులు, కార్మికుల సౌకర్యార్థం క్యాంటీన్‌లో భోజన సదుపాయం కల్పించేందుకు ముందుకొచ్చిందని అన్నారు. ఇందుకు కృషి చేసిన యాజమాన్యానికి బీఎంఎస్ నేతలు మాధవ్‌నాయక్ కృష్ణారెడ్డిలు కృతజ్ఞతలు తెలిపారు.

## డెంగ్యూ జ్వరంతో యువతి మృతి

దుమ్ముగూడెం, (ప్రభాతవార్త) : దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామానికి చెందిన మోతుకూరి వరప్రద (20) అనే యువతి డెంగ్యూ జ్వరంతో బాధపడుతూ సోమవారం మృతిచెందింది. భద్రాచలంలో డిగ్రీ చదువుతున్న ఆ విద్యార్థికి గత కొన్ని రోజుల క్రితం జ్వరం రావడంతో భద్రాచలంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్సలు నిర్వహించగా డెంగ్యూ జ్వరంగా తేలింది. ఆమె రక్తకణాలు (ప్లేట్‌లెట్స్) తగ్గి ఆరోగ్య పరిస్థితి ఆందోళన కరంగా ఉండడంతో మెరుగైన వైద్యచికిత్స కోసం డాక్టర్ల సలహా మేరకు ఖమ్మం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందింది. దీంతో తూరుబాక గ్రామంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.

# సాయుధ పోరాట కేంద్రంగా బ్రాహ్మణపల్లి

## త్యాగధనుల పోతుగడ్డ : బాగం హేమంతరావు

*బోనకల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త*

ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బ్రాహ్మణపల్లి గ్రామం ఉద్యమ కేంద్రంగా భాసిల్లిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పని చేసిన అగ్రనేతలు బ్రాహ్మణపల్లి, రాపల్లిలో రహస్య జీవితం గడిపారని ఆయన తెలిపారు. సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బ్రాహ్మణపల్లి, రాపల్లి గ్రామాల్లో అమరుల స్థూపాల వద్ద ఆదివారం నివాళ్లర్పించారు. రాపల్లిలో మాజీ ఉపసర్పంచ్, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు నల్లమల సత్యనారాయణ బ్రాహ్మణపల్లిలో కొంగర అప్పయ్య, కొంగర అచ్చయ్య, గాదె మాధవరెడ్డి పైడిపల్లి జోగయ్య, నల్లమల గోపయ్య, గాదె పిచ్చిరెడ్డి తదితరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన అనేక మంది వీరోచిత పాత్ర నిర్వహించారని వారి త్యాగాలు అసామాన్యమైనవన్నారు. గాదె మాధవరెడ్డిని ముష్కరులు కాల్చి చంపితే కిరాతక నైజాం సైన్యాలు నల్లమల్ల గోపయ్య శరీరంలో రోజుకో





భాగాన్ని తొలగిస్తూ వారం రోజుల పాటు హింసించి హత్య చేశారని తెలిపారు. సాయుధ పోరాటానికి నాయకత్వం వహించిన చంద్ర రాజేశ్వరరావు, పుచ్చలపల్లి సుందరయ్య, రావి నారాయణరెడ్డి, నల్లమల్ల గిరిప్రసాద్ లాంటి వారు రాపల్లి, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో రహస్య జీవితం గడుపుతూ ఉద్యమాన్ని నడిపించారన్నారు. సాయుధ తెలంగాణ పోరాటం లేకుంటే ఈ ప్రాంతం కల్లోల ప్రాంతంగా ఉండేదన్నారు. విప్లవోద్యమాల పురిటి గడ్డగా నిలిచిన బ్రాహ్మణపల్లి, రాపల్లిలో నేటికి ఉద్యమ వాసనలు ఉన్నాయని తెలిపారు. అప్పట్లో దళానికి సమాచారం ఇచ్చే బాధ్యతను నిర్వర్తించిన కొంగర అప్పయ్య బ్రాహ్మణపల్లి గ్రామానికి 30ఏండ్ల పాటు సర్పంచ్‌గా పని చేశారని తెలిపారు. నాటి త్యాగాలను, ఉద్యమ ఘట్టాలను నేటి తరానికి చేయడంతో పాటు భవిష్యత్‌లో పాలకులు ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడేందుకు ప్రజలను సన్నందం చేస్తున్నట్టు హేమంతరావు తెలిపారు. సాయుధ పోరాట చరిత్ర ఎవరు అవునన్నా, కాదన్నా కమ్యూనిస్టులదే కమ్యూనిస్టు పోరాటం లేకుంటే విలీనం లేదు, తెలంగాణ రాష్ట్రం లేదన్నారు. మహత్తర పోరాట చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని, పోరాట యోధులు మగ్దూం మోహినుద్దీన్, రావి నారాయణ రెడ్డి, బద్దం ఎల్లారెడ్డిల విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, రాష్ట్ర సమితి సభ్యులు జితేందర్ రెడ్డి, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్.సీతామహాలక్ష్మి, తోట రామాంజనేయులు, రావి శివరామకృష్ణ, జిల్లా నాయకులు తాటి నిర్మల, ఏనుగు గాంధీ, తూము రోషన్ కుమార్, ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ, మండల కార్యదర్శి వెంగళ ఆనందరావు, నాయకులు ఏలూరి రమేష్, మందడపు వెంకట్, ఏనుగు రామకృష్ణ, ఏనుగు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మతోన్మాద విధానాలు ప్రమాదకరం

## సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం

*బోనకల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త*

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విధానాలు దేశ ప్రజలకు ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని సిపిఎం చిరునోముల గ్రామశాఖల మహాసభ మాజీ ఎంపిటిసి నిమ్మతోట ఖాన అధ్యక్షతన సోమవారం జరిగింది. తొలుత మహాసభల ప్రారంభ సూచికగా సిపిఎం పతాకాన్ని సీనియర్ నాయకులు సత్యాల వెంకట రామయ్య ఆవిష్కరించారు. అనంతరం జరిగిన మహాసభలో పొన్నం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం నికరంగా పోరాటాలు చేస్తున్నది సిపిఎం మాత్రమేనని అన్నారు. సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి అకాల మరణం ప్రపంచ కమ్యూనిస్టు వ్యవస్థకు లోటు అన్నారు. ఢిల్లీలోని జెఎన్‌యులో వరుసగా మూడుసార్లు గోల్డు మెడల్స్ సాధించిన ఏకైక వ్యక్తి సీతారాం





ఏచూరి అని అన్నారు. ఆయన మరణంతో భారత దేశ కమ్యూనిస్టు వ్యవస్థకు నష్టం జరిగిందన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మతోన్మాద విధానాలను అమలు చేస్తూ భారత రాజ్యాంగాన్ని ప్రమాదకరంలోకి తీసుకుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీపై రైతులను మభ్య పెడుతుందని విమర్శించారు. వైరా బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రుణమాఫీ మొత్తం చేశామని ప్రకటించారన్నారు. కానీ అనేక గ్రామాల్లో తమకు రుణమాఫీ జరగలేదని రైతులు చెబుతున్నారన్నారు. రుణమాఫీపై రైతుల నుంచి ప్రభుత్వానికి వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాస్తవాల ఆధారంగా రూ.2 లక్షల రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

చిరునోముల కార్యదర్శిగా నిమ్మల

నూతన సిపిఎం చిరునోముల శాఖ కార్యదర్శిగా నిమ్మల రామారావు తిరిగి రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. రామారావు మాట్లాడుతూ గ్రామంలో సిపిఎం అభివృద్ధికి కోసం నిరంతరం కృషి చేస్తానని, ప్రజా సమస్యలను పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తానని అన్నారు.

జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చింతల చెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడారు. ఈ మహాసభలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, కిలారు సురేష్, చొప్పకట్లపాలెం శాఖ కార్యదర్శి బోయినపల్లి పున్నయ్య, నీలకంఠం రాము, వేమ రామయ్య, గోళ్ల కోటేశ్వరరావు, శాఖమూరి శ్రీరామ్, పంతంగి శ్రీనివాసరఆవు, అల్లిక రంగయ్య, ముంగి వెంకన్న, చావల మడుగు శ్రీనివాసరావు, పాతనోబయిన దుర్గారావు పాల్గొన్నారు.

## తిరుమలరావు కుటుంబాన్ని పరామర్శించిన కమల్‌రాజ్

*మధిరరూరల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:*



మధిర పట్టణంలో పలు బాధిత కుటుంబాలను సోమవారం జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ పరామర్శించారు. మాజీ కౌన్సిలర్ తాండ్ర తిరుమలరావు సోదరుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తాండ్ర జ్యోతి, వంకాయలపాటి నాగేశ్వరరావు, వైవీ.అప్పారావు, చిత్తారు నాగేశ్వరరావు, అరిగె శ్రీనివాసరావు, అయిలూరి ఉమామహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తకు చేయూతనందించిన మోతీలాల్

*నేరేడుచర్ల సెప్టెంబర్ 16 ప్రభాతవార్త*

పాలకీడు మండలం మునోడ్డు సింగారంకు గ్రామానికి చెందిన కాం గ్రెస్ కార్యకర్త షేక్ హిమాన్ ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతుండగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు, బెట్టెతండా మాజీ సర్పంచ్ మాలోతు మోతీలాల్ సోమవారం ఎంపిపి భూక్య గోపాల్‌తో కలిసి పరామర్శించి కుటంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం గ్రామంలోని గణపతి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపిటిసి నీమా నాయక్, కాంగ్రెస్ నాయకులు గుత్తికొండ భూపాల్‌రెడ్డి, సిహెచ్.కోటయ్య, రావుల కోటయ్య, రాజ మహ్మద్, నకరకంటి జాన్, పిడమర్తి ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.





మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## ఘనంగా వినాయక నిమజ్జనాలు





*మధిరరూరల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:*

మధిరతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం గణేష్



ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. మధిరతోపాటు మండల పరిధిలోని దెందుకూరు, సిరిపురం, అంబారుపేట, నిధానపురం, మాటూరు, మాటూరుపేట, మర్లపాడు, అల్లీనగరం, ఖమ్మంపాడు, చిలుకూరు తదితర గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాలు



జరిగాయి. ముందుగా ఆయా ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో లడ్డూ వేలంపాటలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరించిన వాహనాలపై వినాయక విగ్రహాలను ఉంచి గ్రామాల్లో డప్పువాయిద్యాలు, కోలాట నృత్యాలు, బాణాసంచా మోతలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని నీటివనరుల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. మధిర పట్టణంలోని ఓ అపార్టుమెంట్‌లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఊరేగింపులో కొంతమంది మహిళా భక్తులు స్వయంగా మేళతాళాలను మోగిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూదుల శశికళ, ఆనంద్‌కుమార్, షర్మిల, ప్రియాంక, హాసిని, గోపికధాత్రి, గేదెల ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్‌ను అప్పగించిన ఎస్ఐ సంధ్య

*మధిరరూరల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:*



మధిరకు చెందిన లంకా సాయి అనే యువకుడు ఇటీవల తన ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈమేరకు టౌన్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశాడు. ఎస్ఐ ఎన్.సంధ్య విచారణ చేపట్టి ట్రేస్ చేసి పోగొట్టుకున్న ఫోన్‌ను బాధితుడు సాయికి సోమవారం అందజేశారు.


బై.. బై.. గణేశా..




## ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.12వేలు ప్రభుత్వం ఇవ్వాలి

**- ప్రత్యేకంగా రవాణా రంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలి**

**- సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, ఆటో, క్యాబ్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16 :*



రాష్ట్రప్రభుత్వం ఆటో, క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12వేలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు బి.అయోధ్య, ఆటో, క్యాబ్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్యలు అన్నారు. సోమవారం మణుగూరు పట్టణంలో రాష్ట్ర ఆటో, క్యాబ్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ జీపుజాతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. రవాణా రంగ కార్మికులకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 22, 23 తేదీలలో కొత్తగూడెంలో జరగనున్న రాష్ట్ర ఆటో, క్యాబ్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ మహాసభల విజయవంతానికి జిల్లా వ్యాప్తంగా ఏఐటీయూసీ నాయకత్వం జీపుజాతా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి వ్యవసాయ మార్కెట్ నుంచి పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి రాష్ట్ర మహాసభలను ప్రారంభించనున్నట్లు, దీనికి పెద్దఎత్తున ఆటోకార్మికులు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, దుర్గ్యాల సుధాకర్, సోందె కుటుంబరావు, రాయల భిక్షం, కొత్తపల్లి సీతారాములు, తోట రమేష్, జక్కుల రాజబాబు, గోపీ, వంకా రాములు, రేగల వెంకన్న, బద్రి శ్రీను, ఎండీ పాష, నాగేశ్వరరావు, వేణు, శంకర్, వీరమల్లు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో భారీ ధర పలికిన గణేష్ లడ్డూ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16 :*

మణుగూరు పట్టణంలోని జ్యూయలరీ మార్కెట్ వద్ద ఏర్పాటుచేసిన వినాయక మండపంలోని గణేష్ లడ్డూకు భారీ ధర పలికినట్లు ఉత్సవకమిటీ నిర్వాహకులు తెలిపారు. సోమవారం లడ్డూ కోసం నిర్వహించిన వేలంపాటలో హరిసాయి జ్యూయలరీ యజమాని ఆబోతుల రమణ రూ.1,67,116లకు దక్కించుకున్నట్లు తెలిపారు. లడ్డూను వేలం పాటలో దక్కించుకున్న రమణను కమిటీసభ్యులు స్వామివారి శేషవస్త్రాలతో ఘనంగా సత్కరించి, లడ్డూ ప్రసాదాన్ని అందజేసినట్లు తెలిపారు.



# బైబై గణేష్...!

**- మణుగూరులో భారీ నిమజ్జన ఊరేగింపులు**

**- అత్యంత భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరునికి వీడ్కోలు**

**- అన్నదానాలు, ప్రత్యేక పూజలు**

**- ఆనందోత్సాహాల నడుమ నిమజ్జనం**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16 :*

మణుగూరు మండలంలో వినాయక నవరాత్రులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధలతో సోమవారం గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో బొజ్జ గణపయ్యలకు వీడ్కోలు పలికారు. అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన గణపతి ఉత్సవ కమిటీల నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు. మణుగూరు మండలం, పట్టణంలో ఆనందోత్సాహాల నడుమ భారీ ఊరేగింపులతో గణనాధులను నిమజ్జనానికి తరలించారు. మణుగూరు వర్తకసంఘం, జ్యూయలరీ మార్కెట్, కూరగాయల మార్కెట్ల అసోసియేషన్ల ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. జైభోలో గణేష్‌మహారాజ్‌కీ.. జైగణేష్.. గణపతి బప్పా మోరియా అంటూ నిమజ్జనానికి తరలించారు. మండలంలోని కొండాయిగూడెం వద్ద గోదావరిలో నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. బొజ్జ గణపయ్యలను ఉత్సవ కమిటీల నిర్వాహకులు ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్లు, లారీలు, ట్రాలీ ఆటోల వంటి వాహనాల్లో నిమజ్జనానికి తరలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. నిమజ్జనంలో భాగంగా సాంస్కృతిక నృత్యప్రదర్శనలు, చిన్నారులు, యువకులు, మహిళలు అత్యంత ఆనందోత్సాహాల నడుమ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని కేరింతలు కొడుతూ రంగులు జల్లుకున్నారు. మణుగూరు డీఎస్పీ వి.రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో మణుగూరు సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఎస్సై మేడా ప్రసాద్ సిబ్బందితో కలిసి ఊరేగింపు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా అసోసియేషన్లు, ఉత్సవకమిటీల నిర్వాహకులు పాల్గొన్నారు.







## వాహనాల నిర్వహణకు టెండర్ల ఆహ్వానం

**- మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 16 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రి నందు ఏసీ అంబులెన్స్ నిర్వహణ కొరకు టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 26వ తేదీ సాయంత్రం 4:30నిమిషాల వరకు ధరఖాస్తులు అందజేయాలన్నారు. ఓసీ ప్రభావితవాసులు, భూనిర్వాసితులకు తొలి ప్రాధాన్యత, మాజీ సింగరేణి ఉద్యోగులు, వారి పిల్లలకు రెండవ ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని వీరు రాని ఎడల ఇతరులకు అవకాశం ఇవ్వడం జరుగుతుందన్నారు. పూర్తివివరాలకు సింగరేణి వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆయన తెలిపారు.

## మారుమూల గ్రామంలో వైద్యశిభిరం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ము గూడెం మండలంలోని నర్సాపురం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సుభాష్ ఆధ్వర్యంలో మారుమూల గ్రామమైన డీ.కొత్తగూడెం గ్రామంలో ఆరోగ్య శిభిరం నిర్వహించారు. జ్వర పీడితులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. ఇంటింటి సర్వే, డ్రైడేను నిర్వహించారు. డ్రైడేలో భాగంగా దోమల లార్వా ఉన్న నిల్వ నీరుగుర్తించి తొలగించారు. సీజనల్ వ్యాధుల భారిన పడకుండా అవగాహణ కల్పించారు. అలాగే గర్భిణీ స్త్రీలను పరీక్షించి తగు సూచనలు చేశారు. కార్యక్రమంలో నడికుడి సబ్ సెంటర్ ఏఎన్ఎం, హెల్త్ అసిస్టెంట్ మేల్, హెల్త్ సూపర్‌వైజర్‌లు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్ కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న ఈయనకు దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా మర్యాదపూర్వకంగా మేళతాళాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

## బియ్యం వితరణ

*పినపాక, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త*



మండల పరిధిలోని అడవి రామవరం గ్రామంలో ఒకే కుటుంబానికి చెందిన యల్లగొండ లక్ష్మయ్య, శాంతలు మరణించారు. విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం బాధిత కుటుంబ సభ్యులను సోమవారం కలిసి పరామర్శించారు. స్థానిక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరుక మృతుల దశదిన కర్మల నిమిత్తం 50కేజీల బియ్యాన్ని సాయంగా అందజేశారు. పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోకల వెంకటేశ్వర్లు, ఉగ్గే సురేష్, ఆకుల నాగేశ్వరరావు, చిట్టెం మల్లయ్య, యల్లగొండ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీని వెంటనే రద్దు చేయాలి

*చర్ల, ప్రభాతవార్త ::*

చర్ల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీపీ కోదండ రామయ్య అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కోదండ రామయ్య మాట్లాడుతూ .. మండలంలో కార్యకర్తలను పట్టించుకునే నాధుడే కరువయ్యారని, పార్టీకి కష్టపడి పనిచేసే కార్యకర్తలను ఆదుకునే నాయకుడే లేడని, కార్యకర్తలకు ఏదైనా సమస్య వస్తే వాళ్ళ సమస్యలను పరిష్కరించడానికి ఒక్క నాయకుడు కూడా చొరవ చూపట్లేదని పార్టీకు వచ్చే ఫండ్స్ ఏమైపోతున్నాయో తెలియడం లేదని, కార్యకర్తలకు కానీ, పార్టీ అభివృద్ధికి ఉపయోగించడం లేదని ఆరోపించారు. ఇలాగే కొనసాగితే పార్టీ మండలంలో చాలా నష్టపోతుందని, ఇకనైనా పాత కమిటీని రద్దు చేసి కొత్త కమిటీని ఏర్పాటు చేసి పనిచేసే నాయకులకే పదవులు ఇవ్వాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావును కోరారు. సమావేవంలో పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, ఎస్డీ అజీజ్, అయినవోలు పవన్‌కుమార్, గొమ్ముగూడెం మాజీ సర్పంచ్ పొడియం మురళి, తిప్పాపురం మాజీ సర్పంచ్ కారం కన్నారావు, కొంభతిని రాము, తడికల బుల్లేభాయ్, రావుల కిషోర్, వేములవాడ కృష్ణార్జునరావు, చేప గణేష్, కుప్పల నిరంజన్, ఉబ్బ చంటి, తూర్రం రాజు, తడికల చంద్రశేఖర్, బట్ట కొమరయ్య, గుమ్మల నరేందర్, కొంగూరు సోమరాజు, కంపాల రమేష్, తడికల వెంకటేశ్వర్లు, మైపా వెంకటేశ్వర్లు, వేల్పుల సమ్మయ్య, బంటు వెంకటేశ్వర్లు, మేంతుల నాగరాజు, బంటు నాగరాజు, పుచ్చకాయల సంతోష్, బంటు శివయ్య, పుచ్చకాయల నాగరాజు, గొల్ల నవీన్, కొండ వీర్రాజు, కొండ రమేష్, బంటు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనానికి ఏర్పాటు పూర్తి

**-గణనాథులకు స్వాగతం పలకనున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య**
**-పట్టణంలో ప్రారంభమైన గణేష్ నిమజ్జన వేడుక**
**-నేడు గణేష్ నిమజ్జనం సందర్భంగా పోలీసుల పటిష్టబందోబస్తు**

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

నవరాత్రులు ప్రత్యేక పూజలందుకున్న గణేషుడు గంగమ్మ ఒడిలో చేరేందుకు సిద్ధమయ్యాడు. మంగళవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా ఇల్లెందు పురపాలకం ఆధ్వర్యంలో పాతబస్టాండ్ వద్ద స్వాగత ఏర్పాట్లను సిద్దం చేస్తున్నారు. భారీ స్టేజీని ఏర్పాటు చేసి పట్టణంతో పాటు వివిధ గ్రామాల నుంచి నిమజ్జనానికి వెళ్లే గణనాథులకు పూలతో స్వాగతం పలుకుతూ నమిజ్జనానికి సాగనంపనున్నారు. గణేష్ నిమజ్జనం



సందర్భంగా ప్రతి ఏటా ఇల్లెందులో సందడి వాతావరణంతో ప్రజలు నిమజ్జన వేడుకలను తిలకిస్తూ వస్తున్నారు. ఈ సంవత్సరం సైతం గణేష్ నిమజ్జనాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు పురపాలకం ఆధ్వర్యంలో చైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు ఏర్పాట్లను చేస్తున్నారు. సాయంత్రం 6గంటల నుంచి గణనాథులకు స్వాగతం పలికే కార్యక్రమంలో ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొననున్నారు. గణేష్ నిమజ్జనంను పట్టణంలోని 1వ వార్డు సత్యనారాయణపురం





దర్గాకు వెళ్లే దారిలో గల చెరువులో చేపట్టనున్నారు. చెరువు వద్ద భారీ క్రేన్‌లను జేసీబీలను ఇప్పటికే అధికారులు, పాలకులు



ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా 10వ రోజు కావడంతో కొన్ని బస్తీలకు సంబందించిన వినాయకులను నిమజ్జనానికి తరలించారు. పట్టణంలని ఇందిరానగర్, 13వ వార్డు తదితర వినాయకులు నిమజ్జనంనకు చేశారు. ఈ సందర్భంగా భారీ డప్పులతో నృత్యాలతో గణేషుడిని పట్టణంలోని పురవీధుల గుండాఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. నిమజ్జనం ప్రారంభమైన నేపథ్యంలో పోలీసులు పటిష్టబందో బస్తును ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అల్లరిమూకలను అరికట్టేందుకు బస్తీలలో పోలీసులు జల్లెడ పడుతున్నారు. సిఐ సత్యనారాయణ ప్రత్యేకంగా పట్టణంలో పెట్రోలింగ్‌ను నిర్వహిస్తూ అల్లరిమూకలకు ఇప్పటికే హెచ్చరికలను జారీ చేశారు. ఇప్పటికై రౌడిషీటర్‌లను సైతం అదుపులోకి తీసుకున్నారు. శాంతి బద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని అన్నారు. అనుమానాస్పద వ్యక్తులపై ఇప్పటికే నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. ...

# గుండాలలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం

**-రామాలయం గణేషుడి లడ్డూను రూ.25016 దక్కించుకున్న భక్తుడు**

*గుండాల, ప్రభాతవార్త:*

గుండాలలో గణేష్ నిమజ్జనం వేడుకలు ప్రశాంతంగా ముగిశాయి. నవరాత్రులు విశేష పూజలందుకు గణనాథుడుని బ్యాండు మేళాలతో నిమజ్జనానికి తరలించారు. మండల కేంద్రమైన గుండాలలో నిమజ్జనం సందర్భంగా సందడి వాతావరణ నెలకొంది. గణేష్ నవరాత్రులు విశేషంగా పూజలు నిర్వహించిన భక్తులు స్వామి వారిని చివరి సారిగా ప్రత్యేక పూజలను నిర్వహించారు. తమ విఘ్నాలన్నీ తొలగిపోవాలని కుటుంబాలు సుఖసంతాషాలు, ఆయురారోగ్యాలు, అష్టఐశ్వార్యాలతో పరిఢవిల్లాలని గణనాథుడిని వేడుకున్నారు.

నవారాత్రులు ప్రత్యేక పూజలతో ఆధ్మాతిక చింతనతో ఉన్న ప్రజలు నిమజ్జనానికి తరలించే క్రమంలో గుండెల్లో భారాన్న నింపుకుని స్వామి



వారిని గంగమ్మ ఒడిలోకి చేర్చారు. ఊరేగింపులో బాగంగా మహిళలు, యువత, చిన్నారులు చేసిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. రామాలయం గుడివద్ద గల గణేషుడి లడ్డూని తిరుక్కోవల్లూరి వెంకటేశ్వర్లు, పట్వారి వెంకన్న రూ. 25016కు దక్కించుకున్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా పోలీసులు ఎటువంటి



అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టబందో బస్తును ఏర్పాటు చేశారు. గణేష్ విగ్రహాలతో పాటుగా పోలీసులు త్వరితగతిన నిమజ్జనం అయ్యేలా ఏర్పాట్లను చేశారు.

# తెలంగాణ ప్రజాపాలనకు ఏర్పాట్లు

*ప్రభాతవార్త, సూర్యాపేట*

సూర్యాపేట సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నేడు తెలంగాణ ప్రజా పాలన నిర్వహణ ఏర్పాట్లు సిద్ధం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ముందుగా అమరవీరులకు నివాళులర్పిస్తారు. ఆ తర్వాత జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన, ముఖ్య అతిథుల ప్రసంగాలు అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్సును ముఖ్యఅతిథి సందర్శిస్తారు. అన్ని శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు.



తెలంగాణ ప్రజాపాలన కార్యక్రమ నిర్వహణకు ఏర్పాటు సిద్ధం చేశారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ఇఫ్టూ ఆధ్వర్యంలో జీఎం కార్యాలయం ఎదుట ధర్నా




*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

కోయగూడెం ఓసీ నుంచి ఇల్లెందు సీహెచ్‌పీకి బొగ్గు రవాణాను కొనసాగించాలని రెండు ఇఫ్టూ ల మోటార్ వర్కర్స్ యూనియన్‌ల ఆధ్వర్యంలో సోమవారం జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వర్‌రావు, మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సారంగపాణి, ఇఫ్టూ జిల్లా నాయకులు కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. కోయగూడెం నుంచి ఇల్లెందు సీహెచ్‌పీకి బొగ్గు రవాణా నిలిచిపోవడం కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆకలితో అలమటిస్తున్నారని అన్నారు. బొగ్గు రవాణాకు టెండర్లు వేసినప్పటికీ అమలు చేయడంలో సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణజ అధికారులు స్పందించి బొగ్గు రవాణాను కొనసాగించి కార్మికులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం ఎస్వోటూ జీఎం బొల్లం వెంకటేశ్వర్లుకు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరాటి వెంకటేశ్వర్లు, డి.మోహన్, ఆదేర్ల అంజయ్య, ఎస్‌కే. నజీర్, మోరే వెంకటేశ్వర్లు, విజయ్, నేపాల్, చారి, భద్రం, ప్రశాంత్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### జోగ్గూడెంలో గణేష్ లడ్డూను కైవసం చేసుకున్న పంప్ ఆపరేటర్ జర్పల హేమ్లా

*కామేపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో పంప్ ఆపరేటర్ జర్పల హేమ్లా గణేష్ లడ్డు పాటను కైవసం చేసుకున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఉత్సవ కమిటీ నిర్వహించిన లడ్డు పాటలో రూ. 25,116కు దక్కించుకున్నారు. పాటలో లడ్డూను పొందిన హేమ్లను ఉత్సవ కమిటీ ప్రతినిధులు, సభ్యులు, గ్రామస్తులు సోమవారం అభినందించారు. శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. తొలుత వినాయకునికి విశేష పూజలు నిర్వహించారు.

# రైతు భరోసా వచ్చేనా..!!

- ఆశగా ఎదురు చూస్తున్న రైతన్నలు- రోజులు గడుస్తున్నా అందని మార్గదర్శకాలు- త్రిశంకు స్వర్గంలో కౌలు రైతులు

దమ్మపేట, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రైతులకు రూ.2లక్షల లోపు పంట రుణాలు మాఫీ చేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం మూడు విడతల్లో రైతుల రుణాలు మాఫీ చేసింది. ఇక రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మరో ప్రధాన ఎన్నికల హామీ రైతు భరోసా. ఈ పథకం కింద పంట పెట్టుబడి సాయం కోసం ప్రతీ ఎకరాకు రూ.15వేలు అందజేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. గతంలో రైతుబంధు పథకం కింద బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతీ రైతుకు ఎకరానికి రూ.10వేల ఆర్థిక సాయం చేశారు. ఇదే పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసాగా పేరు మార్చి ఎకరానికి రూ.15వేలు రెండు విడతల్లో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఇందు కోసం మండల కేంద్రాల్లో ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ కూడా చేయడం జరిగింది. ఎన్ని ఎకరాల వరకూ రైతు భరోసా ఇవ్వాలని, ఏఏ పంటలకు ఇవ్వాలి, కౌలు రైతుల పరిస్థితి తదితర అంశాలపై అధికార యంత్రాంగం రైతువేదికల్లో రైతులతో సభలు నిర్వహించి ప్రజాభిప్రాయ సేకరణ నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేసింది. ప్రభుత్వం కూడా విధి విధానాల రూపకల్పన కోసం ప్రభుత్వం కమిటీని కూడా వేసింది. దీని ప్రకారం అధిష్ఠానం కొన్ని మార్గదర్శకాలను కూడా ఖరారు చేసినట్లు సమాచారం. దీని ప్రకారం గత ప్రభుత్వ హయాంలో సాగులో లేని గుట్టలు, కొండలు, రియల్ ఎస్టేట్ భూములకు సైతం రైతుబంధు సాయం అందినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంత సాగు చేసిన రైతులకే కాకుండా అసలు సాగు చేయని భూములకు కూడా రైతుబంధు చెల్లించినట్లు గుర్తించారు. ఈ తరుణంలో పథకం అమలుకు నిర్దిష్ట పరిమితి మేర ఎకరాలకు రెండు విడతల్లో రూ.7500ల చొప్పున మొత్తం రూ.15వేలు రైతు భరోసా ఇవ్వాలని, కేవలం సాగులో ఉన్న భూముకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఇటీవల కాలంలో వార్తలు వెలువడ్డాయి. ఈ క్రమంలో వానాకాలం సీజన్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రూ.15వేల ఆర్థిక పెట్టుబడి సాయం అందుతుందని రైతులు ఆశగా ఎదురుచూశారు.

త్రిశంకు స్వర్గంలో కౌలు రైతులు:
కౌలు రైతుల విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం విషయంలో స్పష్టత ఇవ్వక పోవడంతో కౌలు రైతులు త్రిశంకు స్వర్గంలో ఉన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రకటించింది. వానాకాలం సీజన్ ప్రారంభమై ఇప్పటికే నెలలు గడిచింది. ప్రభుత్వం ఇస్తానన్న పెట్టుబడి సాయం కైలు రైతులకు ఇచ్చే విషయంపై గందరగోళం నెలకొంది. ఈ తరుణంలో కౌలు రైతులు ప్రభుత్వ నిర్ణయం కోసం ప్రభుత్వం వంక చూస్తున్నారు.

రైతన్నలకు తప్పని తిప్పలు: ఆరుగాలం కష్టపడి పంటలు సాగు చేసే అన్నదాతలు రైతుభరోసా డబ్బులకోసం రైతులకు ఎదురు చూపులు తప్పడం లేదు. ప్రభుత్వం నుండి కచ్చితమైన దిశా నిర్దేశం రాక పోవడంతో ముగిసిన సీజన్లో కొందరికి మాత్రమే పెట్టుబడి సాయం అందడం, చాలా మంది రైతులకు అందక పోవడంతో రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారు. నెలలు గడుస్తున్నా రైతుబంధు సాయం అందక పోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరలా కొద్ది రోజుల్లో పంచాయతీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చే అవకాశాలు ఉన్న నేపథ్యంలో గతంలో వలే వాయిదాలు పడితే మా పరిస్థితి ఏమిటని రైతులకు ఆందోళన ఎక్కువైంది. రైతుల ఖాతాల్లో జమ కావల్సిన నగదు విషయంలో ప్రభుత్వం రోజులు గడుపుతూ నేటికి జమ చేయక పోవడంతో రైతుభరోసా అందేనా అనే మీమాంసలో రైతులు కొట్టిమిట్టాడుతున్నారు. యాసంగిఇ సీజన్లో ఎకరం లోపు భూమి ఉన్న రైతుల ఖాతాల్లో తదనంతరం రెండు, మూడు ఎకరాల్లోపు సాగు చేస్తున్న రైతులకు మాత్రమే రైతుబంధు డబ్బులను జమ చేసినట్లు తెలుస్తోంది. అవికూడా అందరికి పడలేదని కొంత మంది చెబుతున్నారు. పెట్టుబడికి డబ్బులు లేక ప్రైవేట్ వ్యక్తుల దగ్గర అప్పులు చేస్తున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ రైతుబంధు సాయం కోసం ఎదురు చూస్తున్నారు. చాలా మంది రైతులు రైతుబంధు రూపంలో పంట సాయం వస్తుందనే నమ్మకంతో దళారుల వద్ద అప్పులు తీసుకువచ్చి పంటలను సాగు చేసుకుంటున్నారు. ఇప్పటికి రైతుబంధు అందక పోవడంతో తెచ్చిన అప్పులపై వడ్డీ పెరుగుతున్నాయని రైతులు చింతిస్తున్నారు. మరో పక్క అకాల వర్షాలతో ఒకపక్క రైతులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఇటీవల వాయుగుండం ప్రభావంతో మండలంలో అనేక పంటలు నీట మునిగాయి. ఈ తరుణంలో పెట్టుబడి సాయం రూపంలో రైతుల కన్నీళ్ళు కొంతమేరైనా తుడుస్తాయా అనే ఆశలో రైతులు ఎదురు చూపులు చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరగా పెట్టుబడి సాయం విషయంలో సరైన మార్గదర్శకాలను రూపొందించి రైతుభరోసా కింద పెట్టుబడి సాయం అందించాలని రైతులు, కౌలు రైతులు కోరుతున్నారు.

# దిగుమతి సుంకం పెంపుపట్ల రైతుల హర్షం

దమ్మపేట, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):
రాష్ట్ర ప్రభుత్వ కృషితో పామాయిల్ దిగుమతి సుంకాన్ని 5.5శాతం నుండి 27.5శాతంకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల పామాయిల్ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో టన్ను పామాయిల్ ధర రూ.16వేల పై చిలుకు పలికే అవకాశం ఉందని ఇది పామాయిల్ రైతులకు శుభ పరిణామమని రైతులు అన్నారు. దీంతో పామాయిల్ సాగు చేసే రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పామాయిల్ సాగు విస్తీర్ణం పెంచి ప్రోత్సాహంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి రైతును ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పలు మార్గాల్లో రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సహకారం, ఆయిల్ఫెడ్ కార్పొరేషన్ కృషి రైతులకు ఉపయోగ పడిందని అభిప్రాయ పడ్డారు. గతంలో ముడి పామాయిల్పై దిగుమతి సుంకం ఎత్తివేయడం వలన పామాయిల్ గెలల ధర తగ్గి రైతులకు నష్టం జరిగిందని దీంతో పామాయిల్ రైతులు నిరాశ పడటమే కాకుండా కొత్తగా పామాయిల్ సాగు చేయాలనుకున్న రైతులు కూడా ఆలోచించే పరిస్థితి ఏర్పడింది. రైతులకు అధిక ధరలను అందించి రాష్ట్రంలో పామాయిల్ సాగును లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్సహించాలంటే ముడిపా మాయిల్పై దిగుమతి సుంకాన్ని తిరిగి విధించి దేశీయ పామాయిల్ రైతులను ఆదుకునే విధంగా చర్యలను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున తుమ్మల కేంద్రానికి కోరిన ఫలితంగా సెప్టెంబర్ 13న కేంద్ర ప్రభుత్వం ముడిపామాయిల్ దిగుమతిపై సుంకాన్ని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం శుభపరిణామని అన్నారు. దీని వలన ప్రస్తుతం టన్ను ధర రూ.14392గా ఉండగా టన్నుకు రూ.1500ల నుండి రూ.1700లు పెరిగే అవకాశం ఉందని ఆయిల్ఫెడ్ అధికారులు చెబుతున్నారు. పామాయిల్కు సరైన ధర పలకగా తీవ్ర నైరాశ్యంలో కొట్టిమిట్టా డుతున్న పామాయల్ రైతులకు ఈ విషయం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, భవిష్యత్పై భరోసా కల్పించిందని పలువురు రైతులు తమ అభిప్రాయాన్ని చెబుతున్నారు. ఇందుకు కృషి చేసిన నాయకు లకు, అధికారులకు, కాంగ్రెస్ ప్రభుత్వానిక రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఖాన్ఖాన్పేటలో అన్నదానం

కల్లూరు, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త)
కల్లూరు మండల పరిధిలోని ఖాన్ఖాన్పేట గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయ ఆవరణలో గణేశుని నవరాత్రుల సందర్భంగా సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షాకీర్ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటి ఖాన్ఖాన్పేట రాజబోయిన చంద్రకాంత్, ధరావత్ రవికుమార్, దాసరి



సంజయ్, యంగల నాగరాజు, భూక్యా శ్రీను, పిట్టల నరేందర్, అచ్చన ముక్తేశ్వరరావు, ఆదిరెడ్డి, సానిక శ్రీనివాసరావు, సానిక లింగరాజు, పైళ్ళ వాసవంతరావు, సోమపొంగు నాగేంద్రబాబు, మేకల రాఘవులు, రాజబోయిన అఖిల్, బెజవాడ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ



దమ్మపేట, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజాపాలన కార్యక్రమం జరిగింది. అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి పలు సమస్యలపై వచ్చిన వారి వద్ద నుండి ప్రజాపాలనలో సోమవారం దరఖాస్తులు స్వీకరించారు. ప్రతీ ఒక్క సమస్యను ఓపిగ్గా విని వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో పలు అభివృద్ధి, వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పలువురు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా నిమజ్జనోత్సవం





అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):
మండల కేంద్రం అశ్వారావుపేటలో సోమవారం గణేష్ నిమజ్జనోత్సవాలు ఘనంగాజరిగాయి. గత 10 రోజులుగా పూజలందు కున్న గణనాధులను మేళ తాళాలు, డప్పు వాయిద్యాలు, తీన్మార్ నృత్యాలతో శోభాయమానంగా పురవీధుల్లో స్వామివార్లను ఊరేగించి నిమజ్జన కార్యక్రమాలు జరిపారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మిగణపతి దేవాలయంలో ఏర్పాటు చేసిన స్వామి వారిని, పాత ఆంధ్రాబ్యాంక్ వీధిలో ఏర్పాటు చేసిన స్వామివారిని, మంగళబజార్లో ఏర్పాటు చేసిన స్వామివారిని పట్టణపురవీధుల్లో ఊరేగింపు శోభాయమానంగా జరిగింది. ఊరేగింపులో విచిత్ర వేషధారణలు అలరించాయి. యువత, చిన్నారులు ఉత్సాహంగా ఊరేగింపులో పాల్గొని స్వామివారికి వీడ్కోలు పలికారు. భక్తులకు ప్రసాదాలను అందజేశారు. అనంతరం గణనాధులను అంకమ్మచెరువులో నిమజ్జనం చేశారు.

## మైనర్ బాలికపై వ్యక్తి అత్యాచారయత్నం

పెనుబల్లి, సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త)
ఓ మైనర్ బాలికపై ఓ 65 ఏళ్ళ వ్యక్తి గత కొంత కాలంగా లైంగిక వేధింపులకు గురిచేస్తున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. వియం. బంజర్ పోలీస్లు తెలిపివన వివరాల ప్రకారం... మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన షేక్ బడేమియా అనే 65 సంవత్సరాల వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికలకు బిస్కెట్లు, చాక్లెట్లు ఇచ్చి మచ్చిక చేసుకుని గత కొంత కాలంగా వేధిస్తున్నాడని, ఆదివారం రాత్రి అదే విధంగా ప్రయత్నిస్తు ఉండటంతో బంధువులు చూసి నిందితుడికి దేహశుద్ధి చేశారు. సోమవారం వియం. బంజర్ పోలీస్లకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయడంతో ఎస్సై వెంకటేష్ బాలికపై అత్యాచారయత్నం చేసిన నిందితునిపై ఎస్సీ, అట్రాసిటీ, ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితునిపై బాధితురాలు కుటుంబ సభ్యులు దాడి చేశారని నిందితుడి బంధువులు ఫిర్యాదు చేయడంతో దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## పండితాపురం మండపాలలో గణేష్ శోభాయాత్ర ప్రారంభం



కామేపల్లి, సెప్టెంబర్ 16 ప్రభాతవార్త:
కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో కొత్త కాలనీ సెంటర్, బస్టాండ్ సెంటర్,సాయిబాబా గుడి వద్ద డిబి సెంటర్, కొమ్మినేపల్లి సెంటర్



లలోని మండపాలలో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సోమవారం జరిగాయి.అన్నదాన కార్యక్రమాలు, విశేషమైన పూజలు ఘనంగా జరిగాయి.కొత్త కాలనీ సెంటర్లో జరిగిన కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ అన్నపూర్ణ దంపతులు వారి కుమార్తె ధనలక్ష్మి చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేయడం జరిగింది.నవరాత్రి ఉత్సవాల అనంతరం జరిగే నిమజ్జన కార్యక్రమంను పురస్కరించుకొని జరిగిన శోభాయాత్ర కార్యక్రమాలను డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించారు.ఈ శోభాయాత్ర కార్యక్రమాల్లో మహిళలు,యువకులు విరివిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సకల జనులకు శుభం చేకూరాలని, గ్రామాలు పాడి పంటలతో సస్యశ్యామలంగా పచ్చగా కళకళలాడాలని, బడుగు బలహీన వర్గాల జీవితాలు మెరుగుపడాలని, ప్రతి ఒక్కరికి సుఖమైన ప్రశాంత జీవితం ఇవ్వాలని విఘ్నేశ్వరుని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బానోత్ నరసింహ నాయక్, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు,షేక్ ఫత్తే అహ్మద్, మేకపోతుల మహేష్, శీలం పుల్లయ్య,



ఎల్‌హెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాడిబండ్ల ప్రసాద్,దొడ్డ శ్రీను,లచ్చన్న, అనంతుల శ్రీను, బద్దల శేఖర్,మేకల మహేష్ బాబు, బండి రాములు, బండి వెంకన్న, దేరంగుల తిరపయ్య,బాధావత్ నాగరాజు, పల్లె వెంకటనారాయణ,మంజుల వెంకన్న, భూక్య వీరన్న,బానోత్ వీర నాగులు,తురక బిక్షం, తురక వీరబాబు,ఎంద్ర సత్యం,రాయల నాగ



శంకర్, జలగం శ్రీను,బొమ్మగాని పిచ్చయ్య, చింతల వెంకన్న, రామకృష్ణ,చల్ల నాగేశ్వరరావు, బొమ్మగాని శ్రీను, మేకపోతుల సందీప్, చల్ల మల్లయ్య,నాగండ్ల జగ్గయ్య,పల్లపు ప్రసాద్, గంటా శ్రీను, పల్లె ఉపేందర్, మహిళలు భారీగా శోభాయాత్ర కార్యక్రమంలో పాల్గొని మేళాలతో, అదరగొట్టే దాన్సులతో,ఆనందంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వినాయక నిమజ్జనంలో పాల్గొన్న చైర్మన్

వైరా, సెప్టెంబర్16,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ పరిధిలోని వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొని సోమవారం నల్ల చెరువులో మొట్టమొదటి విగ్రహాన్ని నిమజ్జనం చేసిన వైరా మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, మున్సిపాల్ కమీషనర్ వేణు, వైరా ఎస్సై భాగ్యరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దార్న రాజశేఖర్, కమిటీ నిర్వాహకులు మాదినేని ప్రసాద్, లగడపాటి బోసు, నల్లమోతు వెంకటయ్య, నాళ్ళ రమేష్, బండారు తిరుపతిరావు, మోదుగు లక్ష్మయ్య, చిట్యాల పుల్లయ్య, గుగులోతు ఉపేందర్, శానిటరీ ఇన్స్పెక్టర్ సైదులు, మున్సిపాలిటీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణపతి మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే



కారేపలి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త :
కారేపల్లిలోని పలు వినాయక మండపాలను సోమవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు కమిటీ నిర్వాహకులు బాణా సంచా కాల్చుతూ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. తొలుత కారేపల్లి పాత శివాలయం ప్రాంగణంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాన్ని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. చిన్నారి తపస్వి భరతనాట్యాన్ని ఆస్వాదించి, చిన్నారిని దీవించారు. అనంతరం భరత్ నగర్ కాలనీలోని వినాయక మండపం సందర్శించి పూజలు చేశారు. అనంతరం ఇటీవల కురిసిన భారి వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లను పరిశీలించి బాధితులకు పరిష్కార మార్గం చూపుతానని హామీ ఇచ్చారు. అనంతరం బీసీ కాలనీ లో నవరాత్రులు ముగించుకుని గణనాథుని నిమజ్జనం సందర్భంగా మండపంలో ప్రత్యేక పూజలు చేసారు కాలనీలో నీటి కొరత సమస్య తీవ్రంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే డిఈ తో సంభాషించి కాలనీవాసులకి ప్రత్యేక వాటర్ ట్యాంకర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం యాదవ బజార్లో గణనాథేని దర్శించుకుని బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం బొడ్రాయి సెంటర్లో గణేష్ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గణేషుడి మండపాల ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి టోని, కాంగ్రెస్ నాయకులు అడ్డగొడ ఐలయ్య, సురేందర్ మనీయార్, గుగులోత్ బీముడు, బానోత్ హిరాలాల్, ధారావత్ వినోద్, నాగవేణి, ఎండి యాకుబ్ అలీ, పెద్ద బోయిన ఉమాశంకర్, మేదరి రాజా, పాల్గొన్నారు.

## గాయపడ్డ హెూం గార్డ్ చంద్ర మృతి

కారేపల్లి, సెప్టెంబర్ 16,, ప్రభాతవార్త :
రొట్టెమ్మకి రేవుమాదారం గ్రామాల మధ్య గల రహదారి మార్గంలో చీమల వారి గూడెం వద్ద ఆదివారం మాదారం నుండి ఖమ్మం వెళ్తున్న హెూమ్ గార్డ్ చందర్ 40 చీమలవారిగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలయ్యాయి బాధితున్ని మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు కాగా వైద్య చికిత్స పొందుతున్న హెూంగార్డు చందర్ సోమవారం మధ్యాహ్న సమయంలో మృతి చెందాడు మృతునికి భార్య శారద ఇద్దరు పిల్లలు ఉన్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొమ్మగూడానికి చెందిన చందర్ ఖమ్మంలో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. తన ద్విచక్ర వాహనంపై మాదారం గ్రామం నుండి ఖమ్మం వెళుతుండగా చీమలవారిగూడెం మూలమలుపు వద్ద ప్రమాదం జరిగింది. తన బామ్మర్ది గుగులోతు తావూరియా ఫిర్యాదు మేరకు డాబల్యూ ఎ ఎస్ ఐ రాజకుమారి కేసు నమోదు తర్యాప్తు చేస్తున్నారు.




### కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## నిత్యావసర సరుకులు కిట్ల పంపిణీ



వైరా, సెప్టెంబర్16,ప్రభాతవార్త:
ఖమ్మం జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఖమ్మం మున్నేరు ప్రాంతంలో వరద ముంపునకు గురైన కుటుంబాలను ఆదుకునేందుకు నా ఖమ్మం కోసం నేను జిల్లా కలెక్టర్ పిలుపు మేరకు విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో వైరా పట్టణంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు విరాళాలు సేకరించారు. వచ్చిన విరాళాలతో లక్ష ఊపాయలు విలువైన నిత్యవసర సరుకులు కొనుగోలు చేసి వరద ముంపు బాధితులకు 200 కిట్లు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపాల్ చైర్మన్ జైపాల్, కమీషనర్ వేణు పాఠశాల కరస్పాండెంట్ జయప్రకాష్ బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపాల్ చైర్మన్ జైపాల్, కమీషనర్ వేణు మాట్లాడుతూ వరద ముంపు ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు నా ఖమ్మం కోసం నేను పిలుపులో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు స్కూలు యాజమాన్యం ఇంటింటికి తిరిగి విరాళాలు సేకరించడం అభినందనీయమని అన్నారు. వరద ముంపులో నిరాశ్రయులైన ముంపు బాధితులను ప్రతి ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ఆదుకోవాలని కోరారు. స్కూల్ కరస్పాండెంట్ జయప్రకాష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన పిలుపు మేరకు నా ఖమ్మం కోసం నేను అనే నినాదంతో విరాళాలు సేకరించి వరద ముంపు బాధితులకు నిత్యవసర సరుకులు అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కౌన్సిలర్ మాదినేని సునీత, స్కూలు ఉపాధ్యాయుని, విద్యార్థులు పాల్గొన్నారు.

## లడ్డు పాటలో శ్రీరామోజి ఉప్పలచారి రూ.31116లకు సొంతం



వైరా, సెప్టెంబర్16,ప్రభాతవార్త:
వైరా పట్టణంలోని లీలాసుందరయ్యనగర్ వీధిలో సిద్ది వినాయక ఉత్సవ కమిటీ నిర్వహించిన లడ్డూ పాటలో యుపిఎస్సీ సాఫ్ట్‌వేర్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ అండ్ మోక్షిత నిధి ఫౌండేషన్ చైర్మన్ శ్రీరామోజి ఉప్పలాచారి పాల్గొని రూ.31116లకు సొంతం చేసుకున్నాడు. లడ్డు పాటతో పాటుగా ఆ గణనాథుని మణిహారాన్ని కూడా దక్కించుకున్నాడు. వైరా పట్టణంలోని పలు వీధుల్లో నవరాత్రులు పూర్తి చేసుకొని పట్టణంలోని పలు వీధుల్లో నవరాత్రులు పూర్తి చేసుకొని గణేష్ మండపాల వద్ద చివరి రోజు నిర్వహించిన లడ్డు పాటల్లో అత్యధికంగా లీలాసుందరయ్యనగర్ సిద్ది వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన లడ్డు పాటలో శ్రీరామోజి ఉప్పలాచారి పాల్గొని రూ.31116కి పాడి సొంతం చేసుకోవడంతో వైరాలో పట్టణంలోనే ఏ గణేష్ మండపం వద్ద లేనివిధంగా లీలాసుందరయ్యనగర్ వీధిలో లడ్డుపాట అత్యధికమైన ధరకు పోవడంతో కమిటీ వారు ఆనందం వ్యక్తం చేశారు. లడ్డు పాటలో పాల్గొని అత్యధికమైన ధరకు సొంతం చేసుకున్న శ్రీరామోజి ఉప్పలాచారిని సిద్ది వినాయక ఉత్సవ కమిటీ ఆగణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అభినందనలు తెలిపి సన్మానించారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించాల్సింది ఉపాధ్యాయులే

- కోటగిరి వర్ధంతి సభలో మోటివేషనల్ స్పీకర్ ఎండి. నవాబ్‌పాషా





*తల్లాడ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త*

విద్యార్థులకు చదువుకోవాలనే లక్ష్యంతో పాటు ప్రణాళికతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని మోటివేషనల్ స్పీకర్ ఎండి. నవాబ్‌పాషా వెల్లడించారు. స్థానిక బాలభారతి విద్యాలయ వ్యవస్థాపకుడు దివంగత కోటగిరి రంగారావు వర్ధంతి సందర్భంగా ఇంపాక్ట్ మోటివేషనల్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు, సంస్కారం, లక్ష్యంపై ఉపాధ్యాయులు బోధించాల్సిన అవసరం ఉందని, విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు పొందుతారని, డబ్బులు, దుస్తులు ఉన్నా సంస్కారం లేకపోతే వారికి గుర్తింపు ఉండదన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులో దాగి ఉన్న నిమిడికృత ప్రతిభా పాటవాలను వెలికితీయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దామోదర ప్రసాద్, డైరెక్టర్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

### నివాళులు...

రంగారావు 13వ వర్ధంతిను పురస్కరించుకుని ఆయన విగ్రహానికి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తాతా భాస్కర్‌రావు, స్వాతంత్ర్య సమరయోధులు నల్లమల పుల్లయ్య, మండల సిపిఎం కార్యదర్శి ఐనాల రామలింగేశ్వరరావు, దారా విష్ణుమోహన్‌రావు, కోటగిరి రాధ, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బెల్లంకొండ ఆంజనేయులు, అకడమిక్ ఇంఛార్జి శశాంక్, జర్నలిస్టులు ఎండి. బహదూర్, జి. నారాయణ, హనుమంతరావు, టికె. ప్రసన్నన్, సత్తెనపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు



*తల్లాడ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన తల్లాడలో గణేష్ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో సోమవారం కనకాభిషేకం, పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి కళ్యాణ మండపంలో కమిటి ఆధ్వర్యంలో ప్రత్యేక వస్త్రాలు ధరించి పూజా కార్యక్రమాల్లో పాల్గొనగా బస్టాండ్ ఎదురుగా బంగారు నగల వ్యాపారి సుధానాయుడు కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమవారం మధ్యాహ్నం ఆర్యవైశ్య యువకులు, మహిళలు ర్యాలీ నిర్వహించారు.



## పేదలందరికి సంక్షేమ పథకాలు అమలుచేయాలి



*పెనుబల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త*

అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అమలుచేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని భవన్నపాలెం, మండాలపాడు గ్రామాలలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం14వ గ్రామ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో గత పదేళ్ళకు పైగా వేరుపడిన కుటుంబాలకు రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తించక తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారన్నారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ ఒక వైపు రుణమాఫీ రాకపోవడంతో పాటు రైతు భరోసా కూడా అందక అవస్తలు పడుతున్న నేపథ్యంలో గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో వేసిన పంటలు దెబ్బతినడంతో రైతుల బాధలు వర్ణానాతీతం అన్నారు. ఈ సందర్భంగా భవన్నపాలెం గ్రామ శాఖ కార్యదర్శిగా దేవర ఆదినారాయణ, మండాలపాడు గ్రామ శాఖ కార్యదర్శిగా సంబారు రామ్మూర్తిని,సహాయ కార్యదర్శిగా నాగా బాలకృష్ణలను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటి సభ్యులు కండే సత్యం, కలకోట అప్పారావు, భూక్య ప్రసాద్, ప్రజా సంఆల నాయకులు చిరంజీవి, సభ్యులు కర్రి కృష్ణయ్య, పదిలం వెంకటేశ్వరరావు, వెంకట రామయ్య, ఈడా ఎంకన్న, తోట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పులిగుండాలను టూరిజం కేంద్రంగా అభివృద్ధిపరచాలి: పోటు





*పెనుబల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త*

మండల పరిధిలో ఉన్న పులిగుండాల ప్రాజెక్టు ప్రాంతాన్ని టూరిజం ప్రాంతంగా అభివృద్ధిపరచాలని, ఎకో టూరిజంగా మార్చి వెంటనే పనులు ప్రారంభించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సిపిఐ బృందం పులిగుండాల ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మాట్లాడుతూ పర్యాటక మంత్రితో పాటు ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క పులిగుండాల, కనిగిరి అటవీ ప్రాంతాన్ని టూరిజంగా అభివృద్ధి చేస్తామని అన్నారని అన్నారు. టూరిజంగా అభివృద్ధి చెందితే ఈ ప్రాంతం గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగవకాశాలు లభిస్తాయని, పరోక్షంగా పలువురికి ఉపాధి లభిస్తాయని, పరోక్షంగా పలువురికి ఉపాధి లభిస్తుందన్నారు. అదే విధంగా పర్యాటకులు వస్తారని తద్వారా ఈ ప్రాంతం పర్యాటక కేంద్రంగా పేరొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, సిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, ఏఐటియూసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, గాదె లక్ష్మీనారాయణ, ఏఐటియుసి మోహనరావు, పొదిల భాస్కరరావు, కల్లూరు సిపిఐ మండల కార్యదర్శి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వజీరుద్దీన్ మృతిపట్ల సంతాపం

*కల్లూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త*



గతంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో విధులు నిర్వహించి, కల్లూరు వాసులకు సుపరిచతులైన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ సహాయ కార్యదర్శి, టిఎన్‌జీవోస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. వజీరుద్దీన్ (43) మృతిపట్ల కల్లూరు మండల ప్రజలు సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మృతిపట్ల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తాడేపల్లి కిరణ్‌కుమార్, కార్యదర్శి నరేష్ తదితరులు నివాళులర్పించారు.

## వీరబ్రహ్మేంద్ర నగర్‌లో మహా అన్నదానం



*కల్లూరు, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని వీరబ్రహ్మేంద్ర నగర్‌లో శ్రీశ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ ఆవరణలో గణేశుని నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై షాకీర్, ఫారెస్ట్ డిఆర్ఓ గుగులోతు రామ్‌సింగ్, కల్లూరు మండల నాయకులు లక్కినేని రఘు, లక్కినేని కృష్ణలు హాజరై ప్రారంభించగా వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి,



అభినందించారు. అలాగే వీరబ్రహ్మేంద్రనగర్‌కు చెందిన మహా కవి ముచ్చర్ల ప్రసాద్‌ను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింగూజ్, శివనాగు చారి, ఆలయ కమిటి సభ్యులు, అధ్యక్షులు తూముల శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి పోలోజ్ గోపాచారి, ఆలయ కమిటి సభ్యులు కంభంపాటి నరసింహాచారి, పోలోజు సుధాకరాచారి, రామడగు కృష్ణమాచారి, పోలోజు సత్యనారాయణ, సంగోజు రవీంద్రాచారి, విశ్వనాథ నరసింహాచారి, సుంకర రమేష్, రామడుగు శ్రీనివాసచారి, పథకమూరి శ్రీకాంత్‌చారి, ముచ్చర్ల వేణు, కాపర్తి శంకర్, పోలోజు శ్రీను, రామడుగు అశోక్, పథకమూడి నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు మరువలేనివి: పోటు

*తల్లాడ, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త*

అమరుల త్యాగాలు మరువలేనివని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపాల వద్ద వారిని స్మరించుకోవడం కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని పినపాక గ్రామంలో చేరిన జాతరకు గ్రామ కమిటీ స్వాగతం పలికి ర్యాలీగా గ్రామ పార్టీ కార్యాలయానికి చేరున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఖమ్మం జిల్లా సమితి సభ్యులు శ్రావణ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటు సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం గ్రామాల విముక్తి కోసం పోరాడినటువంటి కమ్యూనిస్టుల చరిత్ర ఎంత చెప్పినా మరువలేనిదన్నారు. ఆనాడు కమ్యూనిస్టుల పోరాటాల వలన పది లక్షల ఎకరాలకు బడుగు, బలహీన వర్గాలకు కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పంచడం జరిగిందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు ఎప్పుడు అన్యాయం జరిగినా వారికి ఎర్రజెండా తోడుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జితేందర్‌రెడ్డి, ఎర్రబాబు, శివరామకృష్ణ, ఏనుగు వెంకటేశ్వర్లు, రామాంజనేయులు, తాటి వెంకటేశ్వర్లు, ఏపూరి లతాదేవి,



పోటు కళావతి, ఏనుగు గాంధి, నల్లమోతు నరసింహారావు, ఇటికల రామకృష్ణ, శివ. ప్రతాప్, రాకేష్, రాము, పటాన్ మదార్‌ఖాన్, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనోత్సవ వేడుకలు

**నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):** వినాయక చవితి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని చివరి ముగింపు రోజైన సోమవారం నేలకొండపల్లి నందు వివిధ కూడళ్ళ, వీధులలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహాలను పలు వాహనాల పై అందంగా అలంకరించి ఆయా వినాయక విగ్రహ ఉత్సవ కమిటీలు, భక్తులు గ్రామ వీధులలో ఊరేగింపుగా శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనోత్సవాలను ఘనంగా నిర్వహించారు. డిజేలు, బాణాసంచా కాల్చవద్దని పోలీసులు చేసిన నిషేధాజ్ఞలు మచ్చుకైనా కానరాలేదు. పోలీసుల హెచ్చరికలను భేఖాతర్ చేస్తూ కొందరు యువకులు డిజే





సౌండ్ సిస్టమ్‌తో బాణాసంచా కాల్చుతూ ఉత్సాహంగా డ్యాన్స్‌లు చేసారు. మరికొందరు మాత్రం మేళ్ళతాళాలు, డప్పు వాయిద్యాలు, కోలాట బృందాలతో మహిళలు, భక్తులు నృత్యాలు చేస్తూ గులాలు, రంగులు చల్లుకుంటూ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్నారు. గణపతి బప్పా మోరియా, గణేష్ మహరాజ్‌కీ జై అంటూ భక్తులు, పిల్లలు, యువతి, యువకులు నినాదాలు చేస్తూ అత్యంత ఉత్సాహంగా నిమజ్జనోత్సవ వేడుకలలో డ్యాన్స్‌లు చేసారు. భక్తులకు పులిహోర పంపిణీ చేసారు. నేలకొండపల్లి మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో 139 వినాయకుడి విగ్రహాల మండపాలను నిర్వాహకులు, భక్తులు ఏర్పాటు చేసారు. అంతకు ముందు నేలకొండపల్లి లోని కోనేరు ఆంజనేయస్వామి దేవాలయంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద స్థానిక మండల తహసీల్దార్ జే.మాణిక్‌రావు కొబ్బరికాయ కొట్టి పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దోసపాటి చంద్రశేఖర్, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు అప్పన ధనుంజయరావు, కొప్పు కృష్ణమూర్తి, దోసపాటి అచ్చుతరామయ్య, రాయపూడి శ్రీనివాసరావు, కందిమళ్ళ హరిబాబు, అయ్యప్ప శ్రీనివాసరావు, యర్రా నాగేశ్వరరావు, దోసపాటి కల్పన, కొత్త భవాని, తెల్లాకుల జయశ్రీ, కరుణ పాల్గొన్నారు. గణేష్ నవరాత్రోత్సవాల ముగింపు రోజున వినాయకుడి విగ్రహాలను నేలకొండపల్లి లోని కట్టలమ్మ చెరువు, నిధానం కత్తువ, సాగర్ కాలువ లోను, ముజ్జుగూడెం గ్రామం వద్ద గల బాలసముద్రం చెరువు, చెరువుమాధారం చెరువు, పైనంపల్లి




గ్రామం వద్ద పాలేరు వాగు ఏటిలోను, రాజేశ్వరపురం గ్రామం వద్ద గల చెరువు, సాగర్ కాలువలోను విగ్రహాలను నిమజ్జనం చేసారు. మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాలలో కూడా భక్తులు అత్యంత ఘన ంగా వినాయక నిమజ్జనోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# సాగర్ జలాలు సరఫరా చేయకపోతే ఆందోళన చేస్తాం

### -పంటలు ఎండిపోతున్నా మంత్రులు పట్టించుకోరా...
### -తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నేత గుడవర్తి ధ్వజం





**నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):** రెండు రోజులలో సాగర్ జలాలను విడుదల చేసి ఎండి పోతున్న పంటలను కాపాడాలని, లేనియెడల రైతులతో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరించారు. సోమవారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాయం నందు తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశం రైతు సంఘం నాయకుడు రచ్చ నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గుడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒకప్రక్క ప్రకృతి బీభత్సం, మరోకవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వెరసి ప్రతి ఏటా నిండా మునుగుతున్న రైతాంగాన్ని పట్టించుకునే నాథుడేలేదని ఆయన అన్నారు. ఆరుగాలం కష్టించి అనేక వ్యయ ప్రయాసలకోర్చి పంటలు పండించి చేతికందే సమయంలో ప్రకృతి బీభత్సాలు రైతన్నను వెంటాడుతున్నాయని ఆయన ఆవేదన చెందారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన రైతులు సాగు చేసిన వేలాది ఎకరాల పంటలు నీట మునిగి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఆవేతల నుంచి రైతులు తేరుకోక ముందే ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అలసత్వంతో సాగర్ జలాలను విడుదల చేయకపోవడంతో వేసిన పంటలు నీళ్ళు అందక నెర్రెలుబారి ఎండిపోతున్నాయని ఆయన చెప్పారు. భారీ వర్షాలతో చెరువులు, రిజర్వాయర్‌లు జలాలతో నిండుకుండల్లా కళకళలాడుతుంటే రైతులు సాగు చేసిన పంటలకు నీళ్ళు ఇవ్వకపోవడం అధికారులనిర్లక్ష్యంకు అద్దం పడుతుందని ఆయన విమర్శించారు. రుణమాఫీ రాక, రైతు భరోసా అందక వేసిన పంటలు నీట మునిగి తీవ్రనష్టం వాటిల్లడంతో రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆయన చెప్పారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా రైతులకు ఒరిగిందేమి లేదని ఆయన ధ్వజమెత్తారు. నీట మునిగిన పంటలను ముగ్గురు మంత్రులు సందర్శించడం తప్ప ఏమాత్రం ప్రయోజనం లేదని ఆయన ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఎండిపోతున్న పంటలకు సాగర్ జలాలను సరఫరా చేసి ఆదుకోవాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, బెల్లం లక్ష్మీ, మారుతి కొండలరావు, ఎడ్ల తిరుపతిరావు, రైతు సంఘం నాయకులు ఆలగడప అంజయ్య, ఇంటూరి అశోక్, సిరికొండ నాగేశ్వరరావు, తెల్లమేకల శేషుబాబు, చింతలపాటి భాస్కర్ పాల్గొన్నారు.

# పొన్నెకల్లులో రూ.50,116 పలికిన వినాయకుడి లడ్డు పాట

**కామేపల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):** కామేపల్లి మండలం పొన్నెకల్లు గ్రామంలో బొడ్రాయి సెంటర్‌లో మహా గణేష్ మండపం వద్ద వినాయక లడ్డు వేలం పాట ను గ్రామానికి చెందిన కుర్ర లింగయ్య రూ.50,116లకు సోమవారం కైవసం చేసుకున్నారు.భక్తి శ్రద్దలతో పూజించిన లడ్డును వేలం పాటలో అత్యధిక ధరతో కైవసం చేసుకున్నారు.లడ్డును వేలం పాటలో అత్యధిక ధరతో కైవసం చేసుకున్నందుకు ఉత్సవ కమిటీ ఈ సందర్భంగా వారిని అభినందించారు.అనంతరం



మేళతాళాలతో, మహిళలు,యువకులు డాన్సులు చేస్తూ గణేశ శోభయాత్ర నిర్వహించి స్థానిక బుగ్గ వాగులో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గింజల నరసింహారెడ్డి, వడియాల కృష్ణారెడ్డి, యూత్ నాయకులు వల్లభనేని అశోక్, మల్లెల వసంతరావు,నూకల శ్రావణ్, విశ్రాంత మిల్ట్రీ ఉద్యోగస్తులు కుర్ర రమేష్, గణేశ ఉత్సవ కమిటీ సభ్యులు మల్లాది కృష్ణ, దోత్తుల నవీన్, రాజుల వీరబాబు, కొయ్యడ వేణు, బండోజు రహీం, మాదాల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## భూక్య సరోజిని ఆశయాల సాధన కోసం కృషి చేయాలి



**నేలకొండపల్లి, సెప్టెంబర్ 16 (ప్రభాతవార్త):** సిపిఎం నాయకురాలు భూక్య సరోజిని ఆశయాల సాధన కోసం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి వెల్లడించారు. మంగాపురంతండా గ్రామంకు చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు, గిరిజన సంఘం జిల్లా నాయకుడు భూక్య కృష్ణ సతీవియోగంకు గురైనారు. భూక్య కృష్ణ సతీమణి సిపిఎం నాయకురాలు భూక్య సరోజిని సోమవారం ఆకస్మికంగా మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, సామాల మల్లిఖార్జున్‌రావు, కిరణ్, ఇస్లావత్ రామారావు, బి.రమణ, ధీరావత్ నాగేశ్వరరావు తదితరులు మృతురాలు భూక్య సరోజిని భౌతికకాయంను సందర్శించి పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు.

## సమాజంలో మహిళలకు రక్షణ కరవు: బుగ్గవీటి

**ముదిగొండ సెప్టెంబర్ 16, (ప్రభాతవార్త) :**



మహిళలకు రక్షణ కల్పించడంలో పాలకులు వైఫల్యం చెందారని ఐద్వా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు బుగ్గవీటి సరళ అన్నారు. స్థానిక మచ్చ వీరయ్య భవనంలో జరిగిన అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మండల మహాసభలను ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా పక్షపాతి అని చెప్పుకునే పాలకులు వారికి రక్షణ కల్పించడంలో వైఫల్యం చెందారని అన్నారు ప్రతి మహిళ ఏదో ఒకచోట వివక్షతకు గురి అవుతుందని తెలిపారు. మహిళా ముఖ్యమంత్రి పాలనలో ఉన్న పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో ఒక జూనియర్ డాక్టర్ని ఘోరంగా అత్యాచారం చేసి హత్య చేసిన తీరు యావత్ భారతదేశం దిగ్భ్రాంతికి గురైందని అన్నారు. స్త్రీని దేవతగా పూజించే దేశంలో అంగడి సరుకుగా మార్చిన తీరు యావత్ మహిళా లోకానికి అవమానమని అన్నారు. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్ర భారతదేశంలో స్త్రీ నేటికి పనిచేసే ప్రాంతంలో లింగ వివక్షతకు గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సైతం మహిళలు దళితులు గిరిజనులు అత్యంత వివక్షతకు గురవుతున్నారని అన్నారు. మణిపూర్ లాంటి ఘటనలు భారతదేశంలో ప్రతిరోజు జరుగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్త్రీ స్వేచ్ఛ, స్వాతంత్రం , సమానత్వం కొరకు పోరాడాని పిలుపునిచ్చారు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బండి పద్మ మాచర్ల భారతి మాట్లాడుతూ మహిళలు వంటగదికే పరిమితం కాదని శాస్త్ర సాంకేతిక రంగాలలో తమ నైపుణ్యతతో ముందుకెళుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన మహిళలందరికీ నెలకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పి మోసం చేసిందని అన్నారు. తొలుత మహాసభ ప్రాంగణంలో ఐద్వా పతాకాన్ని జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి ఎగరవేశారు. అమరవీరుల చిత్రపటాలకు మహాసభ ప్రతినిధులు పూలు జల్లి నివాళులర్పించారు. అనంతరం నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.

# నిజాం పాలన అంతరించిన రోజు..





## నేడు తెలంగాణ విమోచన దినోత్సవం పట్టించుకోని తెలంగాణ ప్రభుత్వం

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్16 ప్రభాతవార్త:**

తరతరాలుగా ...సాగిన నిజాం నిరంకుశ పాలన నుంచి విముక్తి కలిగించడానికి,. .స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవడానికి సామాన్యులే బందూకులు పట్టి సాగించిన చారిత్రాత్మక పోరాటం అది... ఎందరో యోధుల త్యాగాల ఫలితమే ఈ విజయం. నిజాంకు వ్యతిరేకంగా సాగిన పోరులో జిల్లా ప్రజలు సాయుధ సాయుధ గెరిల్లాలుగా, నాయకులుగా అగ్రభాగాన నిలిచారు. తెలంగాణ విమోచన దినోత్స వం. స్వాతంత్ర్య అనంతరం నిజాం రాజ్యం స్వతంత్ర్య దేశంగా కొనసాగాలని నాటి రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ కోరుకున్నాడు. అందుకు స్వతంత్ర్య భారతదేశంలో కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెసు ప్రభుత్వం అంగీకరించింది. రెండు ప్రభుత్వాలు నిర్యుద్ధ సంధి చేసుకున్నాయి. కానీ ఉధృతంగా సాగుతున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిజాం రాచరికపు పునాదులను కదిలించింది. నాటి పోరాటంలో ఉవ్వెత్తున ఉద్యమించి తుపాకులకు ఎదురొడ్డి నిలిచిన రైతాంగంలో గాని, వెట్టి చాకిరిని ప్రతిఘటించిన పేదలు, వృత్తిదారులు అత్యాధికులు దళితులు,గిరిజనులు, వెనుక బడిన తరగతుల ప్రజలే. నైజాం రాచరికం కూలీపోయి, ఇండియన్ యూనియన్‌లో తెలంగాణ విలీనమైతే, భూస్వామ్య దోపిడి అంతమవు తుందని ఆశించారు. కుల వివక్ష అంతమై తమను సైతం మనుషులుగా చూసే మరో సమా జ నిర్మాణం జరుగుతుందని నమ్మారు. అందుకే ఇండియన్ యూనియన్ లో విలీనాన్ని స్వాగతిం చారు. ఆశలాడియాసలైన ఈ ఘడియాల్లో ప్రజలకు కావల్సింది. సామాజిక న్యాయం, సమ స్యల పరిష్కారం. అందు కోసం పోరాడే రాజ కీయ శక్తులు అంతే తప్ప ఓటు బ్యాంకు రాజకీ యాలు కావు. ఈ చరిత్ర తెలిసిన వారేవరికైనా సెప్టెంబర్ 17ను పాలకులు అధికారయుతంగా విలీన దినోత్సవంగా నిర్వహించడానికి ఎందుకు సిద్దంగా లేరో సులభంగానే అర్థమవుతుంది. ఆ పోరాట స్మృతి. నిజాం కబంధ హస్తాల నుండి హైదరాబాదు సంస్థానం విముక్తి పొందిన రోజును తెలంగాణ విమోచన లేదా విలీన దినంగా పాటిస్తారు. 1947 ఆగస్టు 15న బ్రిటీష్ వారి పాలన అంతమై భారతదేశమంతటా స్వాతంత్ర్య సంబరాలు జరుపుకున్నారు. కానీ దేశం నడి బొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ఆ అదృష్టం లేకుండా పోయింది. అప్పటి వరకు బ్రిటీష్ వారికి సామంతుడిగా ఉన్న హైదరాబాద్ నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ తాను కూడా స్వతంత్రుడిని అయ్యానని ప్రకటించుకున్నాడు. హైదరాబాద్ అటు ఇండియాలో, ఇటు పాకిస్తాన్‌లో కలవదని స్వతంత్రంగా ఉంటుందని ప్రకటించాడు. కానీ సంస్థానం లోని ప్రజలు తాము భారతదేశంలో కలవాలని కోరుకున్నారు. ఆనాటి హైదరాబాద్ సంస్థానం లోని తెలంగాణ, మరాఠ్వాడ,కర్ణాటక ప్రాంతా ల్లో ఇంకా ఫ్యూడల్ పాలన కొనసాగుతుంది. ఒక వైపు దేశ్ముఖ్, జాగీర్దార్, దొరల వెట్టి చాకిరి లో గ్రామీణ ప్రజానీకం మగ్గి పోతుంటే మరోవైపు నిజాం అండతో రజాకార్లు చెలరేగిపోయారు. ప్రజల మాన,ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. గ్రామాలపై పడి ప్రజలను దోచుకోని, హత్యాకాండను కొనసాగిం చారు. నిజాం ప్రోద్భలంతో రజాకార్ల నాయకుడు కాశీం రజ్వీ ఢిల్లీ ఎర్రకోటపై అసఫ్ జాహీ పతా కాన్ని ఎగురే స్తానని విర్రవీగాడు. ఇలాంటి పరిస్థి తిలో నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా స్టేట్ కాంగ్రెస్,కమ్యూనిస్టు పార్టీ ఆర్యసమాజ్ తమ తమ మార్గాల్లో పోరాటాన్ని చేపట్టాయి. ఈ సంస్థలన్నింటినీ నిషేధించాడు. ఉస్మాన్ అలీఖాన్ భారతదేశ నడిబోడ్డున క్యాన్సర్ కంతిలా మారిన హైదరాబాద్ సంస్థానంపై చర్య తీసుకోక తప్పదని నాటి హోం మంత్రి,సర్దార్ వల్లభాయి పటేల్ నిర్ణయించుకున్నాడు.పరిస్థితిని ముందే ఊహించిన నిజాం నవాబు పాకిస్తాన్ సాయం కోసం వర్తమానం పంపడంతో పాటు, ఐక్యరాజ్య సమితిని ఆశ్రయించాడు. ఈ పరిణామాల నేప ధ్యంలో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సం స్థానా న్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబర్ 17న నిజా ం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారు. ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాత ంత్ర్యం వచ్చింది. హైదరాబాదు రాష్ట్రం ఏర్ప డింది. అందుకే సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్స వంగా నిర్వహించు కోవడం గర్వించదగినది.. చరిత్రను గుర్తిస్తూ ఈ రోజున అధికా రిక కార్యక్రమాలు నిర్వహించాలని అన్ని పార్టీలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. ప్రభుత ్వం నోరు మెదప డంలేదు. అందులో ఒక్కో రాజకీయ పార్టీది ఒక్కో వాదన ,పువ్వు గుర్తు వారు విమోచన దినం అని ,కమ్యూనిష్టులేమో విలీన దినం , ఇక మజ్లీస్ పార్టీ విద్రోహదినం అని పేర్కొంటుంది. సీఎం రేవంత్‌రెడ్డి నేతృ త్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దినో త్స వంగా జరుపనున్నది. సిపిఎం తెలంగాణ సా యుధ పోరాటం వారోత్స వాలు నిర్వహిస్తు సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతుంది. విమో చన దినం జరపాలని బిజెపి ఆందోళనలు చేపట్టింది.



## వరదల సమయంలో సేవలందించిన సీఐ, ఎస్ఐను సన్మానించిన గ్రామస్థులు

**మధిరరూరల్, సెప్టెంబరు 16, ప్రభాతవార్త:**

ఇటీవల సంభవించిన తుఫాన్ వరద ప్రభావ సమయంలో పాలవాగు ఉధృతంగా ప్రవహించడంతో మధిర-వైరా ప్రధాన రహదారిలో రాకపోకలు నిల్చిపోయాయి. ఆసమయంలో చేపల వేటకు వెళ్లి వరదలో చిక్కుకుపోయిన మండల పరిధిలోని వంగవీడు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లును మధిర సీఐ డి.మధు, రూరల్ ఎస్ఐ లక్ష్మీభార్గవిలు అర్ధరాత్రి సమయంలో రక్షించటం పట్ల గ్రామస్థులు సోమవారం పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించారు. గ్రామంలో సోమవారం వినాయక నిమజ్జనం సందర్భంగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని సీఐ, ఎస్ఐలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అయిలూరి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో వారంరోజులపాటు అతలాకుతలమైన పరిస్థితుల నేపథ్యంలో పాలవాగు వద్ద ఉగ్రరూపం దాల్చిన సమయంలో పోలీసులు ముంపు బారీనపడకుండా తమ గ్రామాన్ని కాపాడారని కొనియాడారు. వరదలో చిక్కుకుపోయిన వ్యక్తిని కాపాడేందుకు పోలీసు సిబ్బంది నిర్వహించిన పాత్ర అభినందనీయమని పేర్కొన్నారు. సీఐ మధు మాట్లాడుతూ ప్రజల సంరక్షణ, భద్రతా బాధ్యతలను నిర్వహించడంలో తమవంతు కర్తవ్యాన్ని బాధ్యతాయుతంగా నిర్వహించామన్నారు. దీనికి ఇతర శాఖలతోపాటు గ్రామస్థుల సహకారం మరువలేనిదన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తమకు నిత్యం ఫోన్ ద్వారా సమాచారాన్ని తెలుసుకుంటూ అవసరమైన చర్యలను పర్యవేక్షించటం తమకు మరింత బలాన్ని చేకూర్చిందని సీఐ తెలిపారు.

## వినాయకలడ్డును వేలంపాటలో కైవసం చేసుకున్న ముస్లిం సోదరులు

**ఖమ్మంకల్చరల్, సెప్టెంబర్ 16,ప్రభాతవార్త:**

నగరంలోని 33వ డివిజన్ గాంధీనగర్ ప్రాంతానికి చెందిన ముస్లిం కుటుంబ సభ్యులు కులమతాలకు అతీతంగా హిందూ ముస్లిం ఐకత్యాన్ని చాటి చెబుతూ గత మూడు సంవత్సరాల నుండి దేవి నవరాత్రుల్లో మరియు గణేష్ నవరాత్రుల్లో వేలంపాటలో పాడుకోవడం జరుగుతుందని అదే విధంగా ఈ సారి రెండు లడ్డులను వేలం పాటలో పాడగా మూడవ లడ్డున తమ కుమారుడు షేక్ హనీఫ్ అయ్యాన్‌పేరుతో లక్కిడ్రాలో గెలుసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఎల్లవేళలా దేవుని అనుగ్రహం వారిపై ఉండాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం కుటుంబ సభ్యులు షేక్ లతిఫ్, ఎస్‌కె.ఫిరోజ్, ఎస్‌కె.యాకుబ్, జానీ, బాల గణేష్ నవరాత్రుల ఉత్స వ కమిటి నిర్వహకులు మణికంఠ, శ్వేతార్ధ ఉత్స వ కమిటి నిర్వహకులు సుగుణ, శ్రీ గణేష్ ఉత్స వ కమిటి నిర్వహకులు మలిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేట కాంగ్రెస్‌లో మార్కెటింగ్ చిచ్చు

**ఎంఎల్ఏ ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న ఛైర్మెన్ ఎంపిక**

**తీవ్ర వ్యతిరేకతతో ఊగిపోతున్న ఆ బలమైన వర్గం**

**అగ్రజుడు మాటతప్పాడంటూ శాపనార్థాలు**

**పదవి పాతకాపులకే ఇవ్వాలని మరోపక్క డిమాండ్లు**

**అధికార పార్టీకి ఆదిలోనే అసమ్మతి సెగ**

**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

అశ్వారావుపేట నియోజకవర్గ అధికార కాంగ్రెస్‌ని మార్కెటింగ్ కమిటీ చిచ్చు దావాలనమై దహించేందుకు సిద్ధంగా ఉన్నది. ఛైర్మెన్‌గిరి ఎంపికపై తొలుత తమ మనుషులకే మాటిచ్చిన అగ్రజుడు..తీరా ఇప్పుడు వాగ్ధానాన్ని విస్మరించడం సమంజసం కాదని దమ్మపేట మండలానికి చెందిన ఓ బలమైన సామాజిక వర్గపు కీలక నాయకులు ప్రభాతవార్త వద్ద తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలైన కొత్తలో స్వయంగా ఎంఎల్ఏ నే దీనిపై తమకు స్పష్టత ఇచ్చారన్నారు. కొయ్యల అచ్యుతరావు కి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అధ్యక్ష పదవికి హామీ ఉండగా...,ఇప్పుడేమో మరొకరి పేరు తెరమీదకు వచ్చిందని, అంతే కాకుండా కొన్ని కారణాల చేత తనకు ఈ నిర్ణయం తప్పడం లేదని కూడా అగ్రజుడు తేల్చేశారని వారు నొచ్చుకున్నారు. తనకు ఏదేని ఇబ్బంది ఉంటే ఉండొచ్చుగాకా, అందరినీ కూర్చోబెట్టి తన నిర్ణయాన్ని ప్రకటించి ఉంటే సబబుగా ఉండేదన్నారు. తొలి రెండేళ్ళ కాలానికి వేరొకరికి ఇచ్చేస్తున్నప్పుడు ఇక తాము ఈ పార్టీకి చేసిన సేవలకు విలువేముందని వారు నొసలు చిట్లించారు. తదుపరి రెండేళ్ళలో ఏ పరిస్థితులు ఎలా ఉంటాయో ఎవరికి తెలుసని అదేదో తొలి రెండేళ్ళ పదవీ కాలమే తమకు ఇవ్వొచ్చుకదా అని వారు నిలదీస్తున్నారు. అవసరం తిరిపోయిందని అనుకుంటే అది రాజకీయాల్లో అస్స లు అలవికాదనీ దుమ్మెత్తిపోయడం విశేషం. వీరి ధోరణి చూస్తుంటే అంత తేలిగ్గా తీసుకునేలా కనిపించడం లేదు. ఈ తుఫాను మరి ఏతీరాన్ని తాకుతుంతో.

### ఎంఎల్ఏకి పాత కాంగ్రెస్ మద్దతు

దమ్మపేట బలమైన సామాజిక వర్గపు పరిస్థితి అలా ఉంటే...,అనాదిగా కాంగ్రెస్‌నే నమ్ముకుని పాటుపడ్డ వారి వాదన పైదానికి భిన్నంగా ఉంది. నిజానికి ఈక్షణం దాకా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పదవిని అధికారికంగా ప్రకటించకపోయినప్పటికీ, ఇది నిస్వార్థంగా కాంగ్రెస్‌కి సేవ చేసిన మరొకరి పేరు విస్తృతంగా ప్రచారం జరుగుతున్నది. దాదాపు అదే ఖాయమని కూడా అంటున్నారు. కాగా ఆ నాయకుడికి ఈ పదవి ఇచ్చితీరాలని, ఆయన ఏనాడూ తన వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించకుండా ఎలాంటి ప్రలోభాలకూ లొంగకుండా కాంగ్రెస్ పార్టీనే బతికించుకుంటూ వచ్చారని, కాబట్టి ఈ నిర్ణయంలో ఎంఎల్ఏ వెనకడుగు వేయరాదని ఈ పాత తరమంతా జారెకి వెన్నుదన్నుగా నిలబడుతున్నది.

### కరవమంటే కప్పకి-విడవమంటే పాముకి కోపం

జారె ఆదినారాయణ ఎంఎల్ఏ గా విజయం సాధించడానికి ప్రతీ ఒక్కరూ వర్గాలకతీతంగా పనిచేశారు. అందులో సందేహం లేదు. కాబట్టే అంత మెజారిటీ వచ్చిందనేది నిరి ్వవాదాంశం. ఆయనకు సహకరించిన ప్రతీ ఒక్కరూ ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఏదోఓ ప్రయోజనాన్ని ఆశించడం సహజం. అది వ్యక్తిగతమైంది కావచ్చు, పదిమందికీ ఉపకరించే పని కావచ్చు. దీన్నికూడా ఎవరూ తప్పు పట్టలేరు. అందరినీ సమన్వయపరుచుకుంటూ సాధ్యమైనంతలో అసమ్మతి లేకుండా పదవీకాలాన్ని నెట్టుకురావడంలోనే ఎంఎల్ఏ చతురత ప్రదర్శించాలి. అందునా ఇలాంటి పదవుల ఎంపికలప్పుడు మరీ ప్రతిష్ఠలకు దిగుతుంటారు. మాకు ముందు మాటిచ్చారని ఆ దమ్మపేట బలమైన వర్గం బల్లగుద్ది మరీ చెబుతున్నది. కొయ్యల అచ్యుతరావు పేరుని కూడా వాళ్ళు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. ఇదే నిజమైతే మళ్ళీ నిర్ణయం ఎందుకు మారిందనేది వాళ్ల ప్రశ్న. కొత్తగా మరో పార్టీనుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన వారికి అగ్రాసనం వేయరాదని, ఈ విషయంలో తొలినుంచీ కాంగ్రెస్‌లో ఉన్నవారిని ముందువరుసలో నిలబెట్టాలనేది పాతకాపుల వాదన. వీరిద్దరి మధ్యలో ఎంఎల్ఏ నలుగుతున్నారు. మరి ఎంఎల్ఏ పదవంటే అంత ఆషామాషీ కాదుగా. కాబట్టి ఇరు వర్గాలనూ కూర్చోబెట్టి ఏకాభిప్రాయ సాధన కు ప్రయత్నిస్తే అందరికీ మంచిది. లేకపోతే రేపు స్థానిక ఎన్నికలుంటాయి. మరెన్నో రాజకీయ అవసరాలుంటాయి. కరవమంటే కప్పకి-విడవమంటే పాముకి ఆగ్రహం అనేది సర్వసాధారణం. తెలివితో సమస్యను పరిష్కరించుకోవాలి. ఇప్పటికే అనేక విషయాల్లో అప్పుడే అధికార పార్టీ అభాసుపాలవుతున్నది. మనం మంచి చెప్పేవాళ్ళం మాత్రమే అనుసరించాల్సింది ఎంఎల్ఏ.

# చరిత్ర పుటలో చెరగని సంతకం

**రజాకార్లను గడగడలాడించిన సీతరామయ్య**
**అశువులు బాసిన విప్లవ వీరులెందరో**
**తమ్ముడి అచూకికోసం అన్న గడల ముత్యయ్యను చిత్ర హింసలు**
**నేటికి మానని గాయాలు**
**నేడు తెలంగాణ విమోచన దినం**









***కొణిజర్ల, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:*** తెలంగాణ సంస్థానాన్ని ఏలుతున్న నైజాం పాలనను వ్యతిరేకిస్తున్న రోజులవి. తెలంగాణ సాయుధపోరాటం కోసం గ్రామాల్లోని యువకులు తమ ప్రాణాలను కూడా బలిపెట్టి సమ సమజాన్ని స్థాపించాలని కలలు కన్నారు. అందులో భాగంగానే ఆనాడు కొణిజర్ల మండలం తనికెళ్ల గ్రామంలో గడల కృష్ణయ్య, సీతమ్మగార్ల సంతానం మొత్తం సాయుధపోరాటంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భాగమయ్యారు. వీరిలో చిన్న కుమారుడైన గడల సీతరామయ్య అజ్ఞాతంలోకి వెళ్లి సాయుధపోరాటాలు చేపట్టారు. మల్లెల వెంకటేశ్వరరావు దళంలో గడల సీతారామయ్యతో పాటు ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన తుళ్లూరు సీతారామయ్య, తులిశమ్మ దంపతులతో పాటు మరికొందరిని కలుపుకొని అజ్ఞాతంలోకి వెళ్లారు. పగటిపూట అడువుల్లో తలదాచుకుంటూ రాత్రి సమయాల్లో ప్రజలతో సమావేశమై ప్రజలను చైతన్యపరిచేవాడు. ఉమ్మడి కమ్యూనిస్టుగా ఉన్నప్పుడు మహమ్మద్ రజబ్అలీ పుచ్చలపల్లి సుందరయ్య, యాసా వెంకటలాలయ్య, పేరసాని అప్పయ్య, దొండపాటి వెంకయ్య, పిన్నం సత్యం, గడల రామకృష్ణయ్య, గడల సుబ్బయ్యలతో సమాలోచనలు జరిపేవాడు. పార్టీ అభివృద్ధి రైతు కూలీల సమస్యల పరిష్కారానికి కృషి చేశాడు

## - సీతారామయ్యను అంగవస్త్రాల కింద దాచి రజాకార్లను దొరకకుండా చేసిన గిరిజన మహిళ -

ఒకసారి గడల సీతారామయ్య తనికెళ్ల శివారు బోడియాతండాలో ఉన్న సమాచారం అందుకున్న రజాకార్లు తండాను చుట్టి ముట్టడించి తండాలోని ప్రతి ఇంటిని జల్లెడపట్టి వెతకడం ప్రారంభించారు. తండాలోని ఓ గిరిజన మహిళ తన అంగవస్త్రాల కింద సీతారామయ్యను దాచిపెట్టి ఆయనను దొరకకుండా చేసింది. దీనిని బట్టి ప్రజల్లో ఆయనకున్న ప్రేమ ఎంతో అర్ధమవుతుంది.

## - పార్టీ విస్తరణకే లక్ష్యం -

భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా వ్యాప్తంగా విస్తరింపచేయాలనే లక్ష్యంతో సీతారామయ్య పనిచేశారు. తాలుకా కార్యదర్శిగా ఉన్న సీతారామయ్య తనికెళ్లతో పాటు గణేశ్వరం, బురద రాఘవాపురం, పాపకొల్లు, జూలూరుపాడు, అశ్వాపురం, మణుగూరు, మల్లవరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఎర్రజెండా ఎగురవేసి పార్టీస్థాపించి వారందరిని ఎర్రజెండా నీడ కింద పనిచేసేలా చేశారు. గడల సీతారామయ్య పట్టుకున్న రజాకార్ల ఆయన్ను వీధులగుండా ఈడ్చెకెళుతూ గుర్రాలతో తొక్కించి కమ్యూనిస్టులకు సహకరించినవారికి ఇదే గతి పడుతుందని హెచ్చరించారు.

## - కమ్యూనిస్టులకు అన్నంపెట్టిన యాసా మాణిక్యమ్మ

రజాకార్లు కమ్యూనిస్టుల కోసం విస్తృత గాలింపు చర్యలు చేపట్టిన సమయంలో తనికెళ్ల శివారు బోడియాతండా పరిసర ప్రాంతాల్లో తలదాచుకుంటున్న సమయంలో గడల సీతారామయ్య తోబుట్టిన చెల్లెలు యాసా మాణిక్యమ్మ తట్టలో వండిన అన్నంతోపాటు బియ్యం, పచ్చళ్ల తీసుకొని అర్ధరాత్రి సమయాల్లో పోలాల్లో నడుచుకుంటూ వారున్న చోటికెళ్లి ఇచ్చేది. అదే విధంగా మాణిక్యమ్మ కమ్యూనిస్టులకు సహాయపడింది.

## - తమ్ముడి ఆచూకికోసం అన్న గడల ముత్తయ్యను చిత్రహింసలు-

తమ్ముడు సీతారామయ్య అచూకీ కోసం అన్నగడల ముత్తయ్యను పట్టుకెళ్లి రెండు చెట్ల మధ్యలో కాళ్లు చేతులను తాళ్లతో కట్టి చెట్లకు వేలాడదీసి చిత్రహింసలకు గురిచేశారు. అచూకి చెప్పకపోవడంతో తుపాకీ మడిమతో డొక్కలో పొడిచి అతికిరాతకంగా వ్యహరించినా తమ్ముడి జాడ చెప్పని త్యాగం ముత్తయ్యది. గడల రామకృష్ణయ్య, గడల నర్సయ్య కుటుంబాలు సైతం కమ్యూనిస్టు పోరాటంలో పాలు పంచుకున్నాయి.

## -గడల సీతారామయ్య కోసం దళితుడి ప్రాణత్యాగం-

తెలంగాణ సాయుధపోరాటం ఉవ్వెత్తున ఎగుస్తున్న రోజులవి. అక్రమంలో గడల సీతారామయ్యతో పాటు మరో 18 మందిని బోనకల్లు మండలం గోవిందాపురం క్యాంపునకు తరలించారు. వారందరిని వరుసగా నిలబెట్టి మీలో గడల సీతారామయ్య ఎవరో బయటకొస్తే అతని ఒక్కడినే కాల్చి మిగతావారందరిని వదిలిపెడతామని హుకుంజారీ చేశారు. మధిర మండలానికి చెందిన ఓ దళితుడు నేనే గడల సీతారామయ్యను అంటూ బయటకొచ్చాడు. వెంటనే ఆ దళితుడని కాల్చి చంపారు. నిజంగా చనిపోయింది గడల సీతారామయ్య లేక వేరొక వ్యక్తా అని దానిని నివృత్తి చేసుకునేందుకు శవం మీద బట్టలు ఇంటికి పంపించి కుటుంబసభ్యులను క్యాంపుకు రావాలని ఆదేశించారు. చెల్లెలు యాసా మాణిక్యమ్మ గోవిందాపురం క్యాంపుకు వెళ్లింది. అక్కడ అన్న బ్రతికుండటం చూసింది. తన అన్న బ్రతికుండాలంటే చనిపోయిన దళితుడే అన్న అనే విధంగా శవం దగ్గర బోరున ఏడ్చింది. దీంతో నిజంగానే సీతారామయ్య చనిపోయాడని నిర్ధారణ చేసుకొని వెళ్లిపోయారు. అదే విధంగా అన్నను బతికించుకున్న వీరవనిత యాసా మాణిక్యమ్మ

## - పోలీస్ స్టేషన్ మెట్లెక్కని తనికెళ్ల ప్రజలు -

1956-57 సంవత్సరంలో తనికెళ్ల చుట్టు ప్రక్కల గ్రామాల శాంతిభద్రతల నిమిత్తం తనికెళ్లలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారు. కాని 1985 వరకు సుమారు 20 సంవత్సరముల వరకు పోలీస్ స్టేషన్‌లో ఎలాంటి ఫిర్యాదు నమోదు కాకపోవడంతో పోలీస్‌స్టేషన్ ఎత్తేశారు. తనికెళ్లను సోవియట్, రష్యా బృందాలు సందర్శించి తనికెళ్లను మిని సోవియట్‌గా అభివర్ణించారు.

## - పిన్నం సత్యంత్యాగం అజరామం -

తనికెళ్ల సిపిఐ కార్యాలయం సమీపంలో పిన్నం సత్యం ఇల్లు ఉంది. ఆయన ఇంటి ఎదురుగా చింతచెట్టుకు సిపిఐ జెండా కట్టారు. రజాకార్లు పిన్నం సత్యంను చెట్టుపైనున్న జెండాను విప్పి కిందపడేయాలని ఆదేశించారు. దానికి ఆయన నిరాకరించడంతో వారు అగ్రహించి చేతివేళ్లలో సూదులుగుచ్చి కాల్చి చంపుతామని బెదిరించినా ఎదురొడ్డి నిలిచారు. ఆయన ధైర్యాన్ని చూసి వెనుదిరిగిపోయారు.

## - గొర్రెలపాలు అందించిన పెద్ద బిక్షం -

తనికెళ్ల గ్రామానికి చెందిన కమటాల పెద్ద బిక్షం గొర్రెల మందలు ఎక్కువగా ఉండేవి. గొర్రెలపాలు సీతారామయ్య దళం నుంచి వచ్చిన వ్యక్తి అందించడం వలన ఆ పాలు తాగి మధ్యాహ్నం వరకు అన్నం తినకుండా ఉండేవారు.

## - రాలిపోయిన ఎర్ర మందారం -

తనికెళ్ల గ్రామ కమ్యూనిస్టు నిర్మాత అభివృద్ధిలో చిరస్మరణీయుడు గడల సీతారామయ్య కామెర్ల వ్యాదితో బాధపడుతూ 1977 మార్చి 4న వరంగల్ మహాత్మగాంధీ ఆసుపత్రిలో కన్నుమూశారు. ఆయనను ఎడ్లబండిపై కుర్చిలో కూర్చోబెట్టి గ్రామంలోని ప్రతిబజారుకు ఊరేగింపు నిర్వహించారు. ఇంటింటికి సీతారామయ్యకు హారతులిచ్చి కొబ్బరికాయలు కొట్టారు. అంతిమయాత్ర తిరునాళ్లను మరిపించే రీతిలో కొనసాగింది. సీతారామయ్య మరణవార్త విన్న దగ్గర నుంచి ఆయన అంతిమ సంస్కారాలు అయ్యేంతవరకు గ్రామంలో ఒక్క పొయ్యి వెలిగించలేదు. నేటికి ఆయన గొప్పతనం ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఐక్య సమరమే సాయుధ పోరాటానికి నాంది




***చింతకాని, సెప్టెంబర్ 16,, ప్రభాతవార్త :*** హిందూ, ముస్లింలు ఐక్యంగా సాగించిన సమరమే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటమని, భూస్వామ్య, రాచరిక బానిసత్వం పై తిరగబడి, భూమి కోసం, భూక్తి కోసం వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం సాగిందే వీరోచిత తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటమని సిపిఐ ఎంఎల్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి వై పుల్లయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని పొద్దుటూరులో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన వీరుల వారసత్వాన్ని కొనసాగించుతామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో నివాళి సభను, బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. పార్టీ డివిజన్ కార్యదర్శి అర్జున్ రావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సి వై పుల్లయ్య ప్రసంగించారు. మట్టి మనుషుల పోరాటం, వెట్టి మనుషుల ఆరాటం అగ దన్నారు. దొరల గడీల బానీసత్వంపై ఎక్కుపెట్టిన పోరాటం లో నైజాం రజాకారు మూకల జమీందారీ ఆగడాల పై సాగించిన సమరంమని ఆయన కొనియాడారు నెజాం ప్రభువు భూస్వాములు జమీందారుల రక్షకుడన్నారు జమీందారులు వేల, లక్షల ఎకరాల కబ్జాదారులన్నారు గ్రామీణ ప్రాంతాన్ని రైతాంగాన్నీ తమ గుప్పిట పట్టుకొని ఆధిపత్యం చూయించారన్నారు. ఫ్యూడల్ రాచరికపు పడగ నీడలో ప్రజలు నరకం అనుభవించేవారన్నరు. ఫ్యూడలిజం భూస్వామ్య విధానం పై జరిగిన తిరుగుబాటే వారికి అండగా వున్న నైజాం రాచరికం పై సాగించాన సమరబావులే తెలంగాణా పోరాటమన్నారు. ఈ విరోచిత పోరాటం నైజాం రజాకారులకు వ్యతిరేకంగా, జమీందారీ విధానాకి వ్యతిరేకంగా సాగి, 3000 గ్రామాల్ని బానిసత్వం నుంచి విముక్తి చేసిందన్నారు. ప్రజలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిపెట్టిందన్నారు వెట్టి చాకిరీని రద్దు చేసిందన్నారు. కౌలు రైతులకు హక్కులు కల్పించిందన్నారు గ్రామాలలో భూస్వామ్య దరహంకారపు కోరలు విరిచి స్వేచ్ఛా వాయువులు అందించిందన్నారు. నిజాం రాజాకారులనూ, పోలీసుల దౌర్జన్యాన్నీ, నెహ్రూ, పటేల్ మిలటరీ నరహంతకత్వాన్నీ ఎదుర్కొంటూ సాగిందన్నారు. వీర తెలంగాణ సాయుధ పోరాటంలో 4000 మంది అమరులయ్యారన్నారు. వేలాది మంది కాన్సన్ ట్రేషన్ క్యాంపులలో చిత్ర హింసలకు గురయ్యారన్నారు. మహిళలు ఎన్నో అత్యాచారాలకూ, అమానాలకూ గురయ్యారన్నారు. అయినా పోరాటం ప్రజలను వీరులను చేసిందన్నారు. దొరా నీ కాల్మొక్తా, నీ బాంచెన్ అన్న బడుగు జీవి, గడిల ఉక్కు చట్రాలను ధీరత్వంతో బద్ధలు కొట్టాడన్నారు. ఈ పోరాటం చారిత్రాత్మకమైనది. వారోచితమైనదన్నారు. 1946 నుంచి 51 వరకు సాయుధ సమరంగా సాగిందన్నారు. గెరిల్లాయోధుల త్యాగాలతో, కమ్యూనిస్టు వీరుల రక్తం తో తెలంగాణా నేల పులకించిందన్నారు. పరవళ్ళు తొక్కిందన్నారు. అనన్య త్యాగాలు చేసిందన్నారు. ఈ పోరంటంలో భూమి కోసం పోరాడి అమరుడుగా తొలి భాగంలో నిలిచిన వాడే బందగి, పేద ముస్లిం రైతు, 1946లో తెలంగాణా సాయుధ పోరాటం ఆరంభం కావడానికి తొలి అమరత్వం పొందిన వాడు దిడ్డి కొమరయ్య, విసునూరి దేశ్ ముఖ్ కాల్పుల్లో అమరుడైనాడన్నారు. భూమి కోసం ఐ లమ్మ కొడవలి పట్టి పోరాడింది. భీమిరెడ్డి, ఆరుట్ల దంపతులు, నల్ల నర్సింహులు, గంగవరపు శ్రీనివాసరావు, వక్కంతుల సూర్యం తదితరులున్నారు. 4 వేల మంది అమరులు, లక్షల మంది పోరాట వీరులు పోరాటంలో ప్రాణాలంర్పించారన్నారు. భూమికోసం భుక్తి కోసం దేశ విజ్ఞప్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని కొనసాగించాలని ప్రజలు విరివిగా పాల్గొనాలిని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి కె అర్జున్ రావు, డిమిజన్ నాయకులు ఎలదండి బాబు, తడకమళ్ళ సీతారాములు, బండారు భద్రయ్య, కొలేటీ నాగేశ్వరావు ఎస్ కె జానీ నునావత్ శ్రీను, ఆకుల వెంకన్న సైదా, బద్రి, కె వెనుబాబు, చావా వీరభద్రం, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# 76వ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు

**- పోరాటాల పురిటి గడ్డ బోనకల్- నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన ఉద్యమకారులు**

**- ఒకే చితిపై ఏడుగురు దహనం - నేటికి ప్రతిపల్లెల్లో కనిపించే అమరత్వపు జాడలు**

*బోనకల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త*

పగలనకా, రేయనకా కట్టు బానిసలుగా పని చేయించుకుని పట్టెడన్నం పెట్టడానికి చేతులు రాని భూస్వాముల వ్యవస్థకు వ్యతిరేకంగా తుపాకి పట్టి తరిమి కొట్టిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి 75 ఏండ్లు నిండాయి భారత దేశానికి ఆగస్టు 15, 1947న స్వతంత్ర్యం వచ్చినా హైదరాబాద్ రాష్ట్రానికి స్వతంత్యం రాలేదు. నైజాం ప్రభువు మీరు ఉస్మాన్ ఆలీ ఖాన్ తెలంగాణలో 8 జిల్లాలను కర్ణాటకలో నాలుగు జిల్లాలను, మహారాష్ట్రలో రెండు జిల్లాలను స్వతంత్ర్య రాజ్యంగా ప్రకటించుకుని పరిపాలన చేస్తున్నాడు. నైజాం పాలనకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ పిలుపు మేరకు ఉద్యమకారులు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగించడంతో 1948 సెప్టెంబర్ 17న విముక్తి లభించింది. ఈ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన మహా ఉద్యమం దాటికి నైజాం ప్రభుత్వం తోక ముడిచింది. దేశ స్వతంత్ర్యం










కోసం ప్రాణాలు ఫణంగా పెట్టిన యోధులకు జోహార్లు అర్పిస్తూ నాటి తెలంగాణ ఉద్యమ కారుల స్మృతులను తెలుసుకుందాం.

## నైజాం నవాబు నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన ఉద్యమకారులు

బాంచన్ నీ కాల్మొక్త దొర అన్న అమాయక ప్రజల నిరకుంశ పాలనను నిరసించి నైజాం నవాబు పాలకులకు వ్యతిరేకంగా మర తుపాకులు చేత భూమి అధిక వడ్డీల పేరుతో గ్రామాణ ప్రాంతాల రైతాంగ దోపిడీ వ్యవస్థపై కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో ఆంధ్ర మహాసభ సాక్షిగా ఉద్యమం మొదలైంది. తెలంగాణ దోపిడీదారులైన భూస్వాములు దొరలకు అండగా నిలిచిన నైజాం నవాబు పాలకులకు నూకలు చెల్లేదాక పోరాడే దీక్షగా ప్రదర్శించిన తెలంగాణ సాయుధ పోరాటం మహోన్నతమైంది. నాటి వరంగల్ జిల్లాలో అంతర్భాగమైన నేటి ఖమ్మం జిల్లా బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన సాయుధ పోరాట యోధులు రావెళ్ల జానకి రామయ్య ఆంధ్రమహాసభ జిల్లా అధ్యక్షుడిగా అతని నాయకత్వంలో గోవిందాపురం, లక్ష్మీపురం, తూటికుంట్ల, ముష్టికుంట్ల, పెద్దబీరవల్లి, పొద్దుటూరు, సీతానగరం, బ్రాహ్మణపల్లి, రాయన్నపేట గ్రామాలకు చెందిన యువకులను ఉద్యమకారులుగా తీర్చి దిద్దారు. వీరిలో లక్ష్మీపురం గ్రామానికి చెందిన మల్లెల వెంకటేశ్వర్లును దళ కమాండర్‌గాను, గోవిందాపురం గ్రామానికి చెందిన తమ్మారపు గోవిందు చుండూరు నర్సింహారావు, జొన్నలగడ్డ రామయ్య ప్రజా నాయకుడిగా నియమించుకుని అదేవిధంగా దళ కమాండర్ ఆధ్వర్యంలో దళ సభ్యులుగా ఇదే గ్రామానికి చెందిన యువకులైన రావూరి వెంకట రామయ్య, మల్లెల విశ్వనాథం, తమ్మారపు భద్రయ్య, తమ్మారపు మస్తాన్, తమ్మారపు భూషయ్య, చుండూరి కృష్ణమూర్తి, ఉమ్మినేని ఆది నారాయణ, పుల్లూరి రత్తయ్య, తొల్లూరి శంకరయ్య, కొంగర నర్సయ్య, ఆకిన వెంకట రాములు, నల్లమల్ల గోపయ్య, మందడపు బుచ్చయ్య, ఆరుపల్లి జోగయ్య, పారుపల్లి పుల్లయ్యతో పాటు గాదె మాధవరెడ్డి, గాదె నారాయణరెడ్డి, గారి పిచ్చిరెడ్డి, పైడిపల్లి జోగయ్య, కొంగర అప్పయ్య, గూడపూడి శేషయ్య, కటారి రామకోటయ్య, నిమ్మతోట జగ్గయ్య, కిలారి దశరథ రామయ్య తమ్మారపు పెద్దమ్మ, మూర్తి వీరయ్య, కారంగుల సైదులు, తాళ్లపల్లి రాములు, మోతారపు రామచంద్రయ్య, అనంతరామయ్య, తాతా సీతారామయ్యలు ఉన్నారు. వీరందరూ కూడా మడప తప్పకుండా నిజాం పాలకులు వ్యతిరేకంగా తుపాకులు చేత బూని పోరాటాలు నిర్వహించి భూస్వాములు దగ్గర నుంచి వందలాది ఎకరాలను విడిపించి పేదలకు పంపిణీ చేశారు. రైతుల దగ్గర అక్రమంగా దోచుకున్న ధాన్యాన్ని పేదలకు పంచి నైజాం సైన్యంపై దాడులు చేసి వారి వెన్నులో వణుకు పట్టించారు. వీరు పోరాటం కృష్ణాజిల్లా వత్సవాయి క్యాంపుగా ఏర్పాటు చేసుకుని ఉద్యమకారులకు కొరియర్లుగా జకరయ్య, కొత్తపల్లి కృష్ణమూర్తి, తమ్మారపు వెంకట కోటయ్య, నిమ్మతోట సీతయ్య, రెంటాల శేషయ్య, తెలంగాణ సాయుధ పోరాట యోధులకు సహాయ సహకారాలు అందించారు. తెలంగాణ ప్రాంతంలో ఉద్యమాలు ఉధృతం చేశారు. వీరే కాకుండా సాయుధ తెలంగాణ పోరాటం జిల్లాలో ఉన్నత దశకు చేరుకున్న సమయంలో వీరోచిత రక్త తర్పణం గావించారు. జిల్లాలో నాటి నైజాం అనుకూల రజాకార మూకలు దురంతాల వేలాది ప్రజల నిర్బంధాన్ని చవి చూసిన చరిత్ర వందల సంఖ్యలో పోరాట యోధులు నెత్తుటి జాడలు నేటికీ ప్రతిపల్లెల్లో కనిపించిన దృశ్యాలు కనిపిస్తాయి. ఒకే చితిపై ఏడుగురు దహనం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని అంతమొందించాలని నెపంతో నైజాం నవాబు రజాకారులు సైతం ఉమ్మడిగా ఉద్యమకారులపై దాడి చేసి ఎంతోమందిని మట్టుపెట్టారు. అయినా తెలంగాణ సాయుధ పోరాట వీరులు వారి సైన్యానికి తలవంచకుండా ఈ పోరాటంలో నైజాం సైన్యాన్ని హత మర్చారు. సాయుధ పోరాట యోధుల సమాచారం తెలపాలంటూ అనేక గ్రామాల్లో అనేకమంది అమాయక ప్రజలను తుపాకులతో కాల్చి చంపిన సంఘటనలు దానిలో భాగంగా అల్లపాడుకు చెందిన ఎలమందల చంద్రయ్య, మంద అచ్చయ్య, మల్లాపురానికి చెందిన గొర్రెముచ్చుల అంజయ్య, మద్ది రాములు, మడుపల్లి వీరస్వామి, సామినేని గోపయ్య, రేపల్లెవాడకు చెందిన తమ్మినేని బుచ్చయ్య, కొత్తపల్లి కృష్ణమూర్తి, తమ్మారపు వెంకట కోటయ్యలను పట్టుకుని చిత్రహింసలు పెట్టి రేపల్లెవాడ ఊరి బయటకు తీసుకు వచ్చారు. వీరిలో తమ్మారపు వెంకట కోటయ్య, కొత్తపల్లి కృష్ణమూర్తిలను బంధించి సాయుధ పోరాట యోధుల సమాచారం తెలియజేయాలని చిత్రహింసలకు గురి చేస్తూ వారి ద్వారా సమాచారం రాబట్టే ప్రయత్నంలో నైజాం సైన్యం కళ్లగప్పి ప్రాణాలు కాపాడుకుని ఉద్యమకారుల ప్రాణాలు కాపాడారు. రేపల్లెవాడ నుంచి నైజాం తుపాకులకు బలైన ఏడుగురు శవాలను గుర్రాలతో ఈడ్చుకుంటూ ఉద్యమకారుల గ్రామాలైన గోవిందాపురం తీసుకు వచ్చి ఊరి బయట మంగళి గుట్టపై ఒకే చితపై వేసి ప్రజల కళ్లెదుటే దహనం చేశారు. ఎవరైనా ఉద్యమకారులకు సహకరిస్తే ఇదేగతి పడుతుందని హెచ్చరించారు.

## ఉద్యమకారుల ఉసురు తీసి రజాకార్ల సైన్యం

సాయుధ పోరాట దళాలు వెంట నైజాం సైన్యాలు వెంబడించడంతో నైజాం సైన్యాన్ని ఎదురించి తుపాకులతో పోరాటాలు చేస్తున్న సమయంలో వైరా మండలం పాలడుగు సమీపంలోని పులిగొట్ట వద్ద జరిగిన కాల్పుల్లో చిరునామాలకు చెందిన బోడపూడి శేషయ్య, కటారి రామకోటయ్య, నిమ్మతోట జగ్గయ్యలు నైజాం పోలీసులపై కాల్పులు కురిపిస్తున్న సందర్భంలో శేషయ్య, కటారి రామకోటయ్య, నైజాం తుపాకులకు బలయ్యారు. వీరిలో నిమ్మతోట జగ్గయ్య ప్రాణాలు కాపాడుకుని తప్పించుకున్నాడు. వీధి శవాలను చిరునోముల ఊరిలో తీసుకు వచ్చి కొంతమందిని పిలిచి ఈ శవాలను ఎవరివని వారి కుటుంబ సభ్యులకు సమాచారం తెలపాలని నైజాం సైన్యం బంధించింది. అయినప్పటికీ ఎవరూ నోరు విప్పలేదు. ప్రభుత్వానికి వ్యతిరేకించిన వారికి ఎలాంటి పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. అలాగే బ్రాహ్మణపల్లికి చెందిన గాదె మాధవరెడ్డి, పైడిపల్లి జోగయ్య, పుల్లయ్యలు కలకోట రజాకారు మూకలు గ్రామాల్లో పడి రాత్రి వేళల్లో దోపిడీ, దొంగతనాలు లూటీలు చేస్తున్న సమాచారం తెలుసుకుని విచారించేందుకు వెళ్లిన వీరి ముగ్గురిని రాకను తెలుసుకుని రజాకారులు చుట్టుముట్టి మాధవరెడ్డిని తుపాకులతో బరిసెలతో హతమార్చారు. జోగయ్య, పుల్లయ్యలు వారి దగ్గర ఉన్న నాటు బాంబులు వేసి రజాకారులు, గూండాల నుంచి తప్పించుకున్నారు. ఈ పోరాటంలో అనేక మంది సాయుధ పోరాట యోధుల ఆనవాళ్లు లేకుండా తుపాకులతో కాల్చి చంపారు. ఉద్యమకారుల ప్రాణాలను నైజాం రజకార్లు ఉసురు తీసుకున్నారు. వారిని పారదోలే వరకు ఉద్యమాన్ని ఎంతో పటిష్టంటా ముందుకు నడిపించారు. నైజాం ప్రభుత్వం తోక ముడిచేలా దాడులు నిర్వహించే భాగంగా ఎందరో ఉద్యమకారులు అమరులయ్యారు. పోరాటంలో నేలకొరిగిన వీరులకు గుర్తుగా గోవిందాపురంలోని తెలంగాణ ఉద్యమ సాయుధ పోరాట యోధుల అమర వీరులకు చెందిన బోడెపూడి శేషయ్య, కటారు రామ కోటేశ్వరరావు, బోడేపూడి పున్నయ్యలకు వీరితో పాటు బ్రాహ్మణపల్లిలో గాదె మాధవరెడ్డి, నల్లమల్ల గోపయ్య, గాదె నారాయణ రెడ్డి, పిచ్చిరెడ్డి, పైడిపల్లి జోగయ్య, కొంగర అచ్చయ్యలకు గుర్తుగా స్మారక స్థూపాలు ఏర్పాటు చేశారు.

# మద్యం అక్రమ అమ్మకాలను అరికట్టాలి

*బోనకల్, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త*

మండలంలోని 21 గ్రామాల్లో బెల్టు షాపుల ద్వారా విచ్చల విడిగా జరుగుతున్న మద్యం అక్రమ అమ్మకాలను అరికట్టాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రాయన్నపేట తూముప్రకాశ్ భవన్‌లో విలేకర్ల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం దుకాణాల్లో ఒక్కో క్వార్టర్ బాటిల్స్ పై ఎంఆర్‌పి కంటే 20 రూపాయలు అదనంగా తీసుకుని పెద్ద సంఖ్యలో బెల్టు షాపుల నిర్వాహకులకు అక్రమంగా అమ్మకం చేస్తున్నారని అన్నారు. ఫలితంగా గ్రామాల్లో విచ్చలవిడిగా అమ్మకాలు జరిపి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత ఎక్సైజ్ అధికారులకు గ్రామాల్లో మహిళలు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అర్ధరాత్రి అయినా, అపరాత్రి అయినా తెల్లవారు జామునా అయినా బెల్టుషాపులు న రగామాల్లో 24 గంటల సర్వీస్‌లా అందుబాటులో ఉంచి ప్రజల ఆరోగ్యాలకు తూటు పొడుస్తున్నారని అన్నారు. వీటివల్ల మద్యానికి బానిసై అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి అసాంఘీ కార్యకలాపాలను నివారంచాల్సిన అధికారులు బెల్టు షాపుల నిర్వాహకుల నుంచి మాముళ్ల మత్తులో ఉన్నారని ఆరోపించారు. ఏ బెల్టు షాపు నుంచి మాముళ్ల అందలేదో ఆ షాపును టార్గెట్ చేసి వేధింపులకు గురి చేస్తున్నారని



అన్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో బెల్టుషాపులు తొలగించి ఆరోగ్య పల్లెలుగా మార్చాలని సంబంధితాధికారులను కోరారు. తొలగించని యెడల రానున్న రోజుల్లో బెల్టుషాపుల నిర్మూలించడానికి సిపిఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున గ్రామాల్లో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి ఏలూరు పూర్ణ చందర్‌రావు, మండల నాయకులు వల్లబోయిన వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

# కర్ర ప్రభాకర్‌రెడ్డిని పరామర్శించిన దైద రవీందర్, బోళ్ల వెంకట్‌రెడ్డి

*కేతేపల్లి, సెప్టెంబర్ 16, ప్రభాతవార్త:*

కేతేపల్లి మండలం బొప్పారం మాజీ సర్పంచ్ కర్ర ప్రభాకర్‌రెడ్డి



అనారోగ్యానికి గురవడంతో ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వారిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిఎంఎస్సీ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి పరామర్శించారు. వీరితోపాటు కేతేపల్లి మాజీ ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్ల జీవన్‌రెడ్డి సింగిల్ విండో డైరక్టర్ కేశయ్య బొప్పారం గ్రామశాఖ అధ్యక్షుడు శివయ్య, కాసనగోడు కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు తిరుపతి శ్రీను కిరణ్ అనిల్ బోసు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభాకర్, కుంచం మహేష్ తదితరులు పాల్గొన్నారు.